@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
# మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
శనివారం 19 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-





తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది



SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


# డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ



- 52.08 లక్షల మంది రైతులకు ఫార్మర్ ఐడిలు
- 80 శాతం రాయితీపై కంటింజెన్సీ విత్తనాలకు రూ.200 కోట్లు
- పంటల బీమాకు 44 లక్షల దరఖాస్తులు.. రూ.16 వేల కోట్ల బీమా రక్షణ
- సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో మంత్రి అచ్చెన్నాయుడు

హైదరాబాద్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతికతను రైతుకు చేరువ చేస్తూ, సాగు వ్యయాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు అండగా నిలుస్తూ డిజిటల్ వ్యవసాయం, పప్పుధాన్యాల స్వయం సమృద్ధి, ఎరువుల పారదర్శక పంపిణీ, పంటల బీమా, మార్కెటింగ్ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలుపుతున్నామన్నారు. హైదరాబాద్ లో - మిగతా 3లో



జమ్మూకశ్మీర్‌లో

# ఉగ్ర ముఠా గుట్టురట్టు

- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్
- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన నిందితులు
- వారిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్న అధికారులు

# పోర్టు ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఒకేసారి 28 ప్రాజెక్టులు.. 20,000 ఉద్యోగాలు
- రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు
- ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) - మిగతా 3లో

# ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు

- ఏఐ స్కిల్స్ తప్పనిసరి
- నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం
- 10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
- సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం



# నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

- బరిలో నుంచి తప్పుకున్న అభ్యర్థి
- కాంగ్రెస్‌కు మద్దతు
- బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం
- నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి తప్పుకున్న మమతా వర్గం అభ్యర్థి
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు నామినేషన్ ఉపసంహరణ





# మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

- బర్త్‌డే విషెస్ చెప్పి పశ్చిమాసియా పరిణామాలపై చర్చ!
- ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజు సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ అధ్యక్షుడు
- పశ్చిమాసియా పరిణామాలు సహా ఇతర అంశాలపై ఇరువురు నేతల చర్చ



# ఓటు చోరీ.. అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- టీఎంసీ పార్టీ గుర్తును వాడొద్దని మమతా బెనర్జీ వర్గాన్ని ఆదేశించిన ఈసీ
- తీవ్రంగా ఖండించిన రాహుల్ గాంధీ
- "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్.




# నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

- సుప్రీంకోర్టుకు చెప్పిన కేంద్రం
- ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని వెల్లడి

# అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్, అసెంబ్లీపై స్పియర్ టవర్

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ 66వ అథారిటీ సమావేశం
- అసెంబ్లీ భవనంపై రూ.661 కోట్లతో స్పియర్ టవర్ నిర్మాణానికి ఆమోదం
- రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.1548 కోట్ల టెండర్లకు గ్రీన్ సిగ్నల్
- విజయవాడ-గుంటూరును కలుపుతూ మాస్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థకు ప్రణాళికలు
- ఎకరం లోపు రైతులకు కూడా యాన్యుటీ చెల్లింపునకు సమావేశం అంగీకారం



అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 66వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. రాజధాని నగరానికి మకుటాయమానంగా నిలిచేలా అసెంబ్లీ భవనంపై 250 మీటర్ల ఎత్తైన స్పియర్ టవర్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. స్పియర్ టవర్, లిఫ్టుల నిర్మాణం కోసం రూ.661 కోట్ల వ్యయానికి సమావేశం అంగీకారం తెలిపింది. ప్రజాస్వామ్యానికి దేవాలయమైన అసెంబ్లీ భవనంపై నిర్మించే ఈ స్పియర్, ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా, ఓ వ్యూ పాయింట్‌తో సహా నిర్మించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లోని ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) జోన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి - మిగతా 3లో



# పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

- ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను ఖండించిన భారత్
- పాక్ నౌక ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ప్రమాదం జరిగిందన్న విదేశాంగ శాఖ
- 1991 ద్వైపాక్షిక ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

# ఓటు చోరీ, అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

బంగాల్ ఉపఎన్నికల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్? కాంగ్రెస్ (టీఎంసీ)ని పార్టీ పేరు, గుర్తులను ఉపయోగించవచ్చని ఎన్నికల సంఘం (ఈసీ) ఆదేశించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రజాతీర్పును కాపాడడమే ఎన్నికల సంఘం ప్రధాన విధి అని, కానీ దానికి బదులుగా అది ప్రజల తీర్పును తారుమారు చేసే శక్తులకు సహకరిస్తోందని శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు. "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్. ప్రతిసారీ ఇదే పద్ధతి. పార్టీలను చీల్చడానికి బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయి. ఆ తర్వాత వాటి ఎన్నికల గుర్తును లాగేసుకుంటాయి. ఒక పార్టీ మొత్తాన్నే దొంగిలించగలిగినప్పుడు, కోట్లాది మంది భారతీయుల ఓట్లను కూడా చోరీ చేయడంలో ఆశ్చర్యం లేదు. ఓటు చోరీ, గవర్నమెంట్ చోరీ, ఇప్పుడు పార్టీ చోరీ– ఇవి మన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నాలుగా మారాయి. అందుకే ఈ పోరాటం కేవలం మమతా బెనర్జీది మాత్రమే కాదు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోరుకునే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ఓటరు పోరాటం" అని రాహుల్ గాంధీ ఎక్స్? వేదికగా పేర్కొన్నారు.

**మోదీకి పుట్టిన రోజు కానుక**

బంగాల్ ఉప ఎన్నికల వేళ ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్? (ఏఐటీసీ) వర్గాలు తమ పార్టీ గుర్తు వాడకూడదని ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే శుక్రవారం ఉదయంలోగా తమకు నచ్చిన పేర్లు, గుర్తులను సమర్పించాలని కోరింది. దీనిని కాంగ్రెస్ పార్టీ గురువారం



తీవ్రంగా ఖండించింది. ఇది రాజ్యాంగ బాధ్యతల నుంచి ఎన్నికల సంఘం తప్పుకోవడమేనని విమర్శించింది. ఏఐటీసీ పేరు, గుర్తును నిలిపివేయడం అనేది ప్రధాని నరేంద్ర మోదీకి సీఈసీ జ్ఞానేశ్ కుమార్? 'అర్ధరాత్రి ఇచ్చిన పుట్టినరోజు కానుక' అని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది.

**ఎవరికీ నష్టం వాటిల్లకుండా ఉండేందుకే!**

గురువారం రాత్రి ఈసీ ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వీటిపై మమతా బెనర్జీ, అరూప్రాయ్? నేతృత్వంలోని రెండు వర్గాల నాయకుల వాదనలు విన్న తర్వాత 'ఎలక్షన్ సింబల్స్? (రిజర్వేషన్? అండ్ అలాట్?మెంట్) ఆర్డర్? 1968' నిబంధనల ప్రకారం, ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని ఈసీ పేర్కొంది. ప్రస్తుతం ఇరువర్గాలు తమదే అసలైన పార్టీ అని చెప్పుకుంటున్నాయి కాబట్టి, దీనిపై తాము ఓ సమగ్ర నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. అందుకే రెండు వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి, వారి హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడానికి, గత సంప్రదాయాలను అనుసరించి ఈ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినట్లు ఈసీ పేర్కొంది. "అరూప్? రాయ్? (పిటిషనర్?) నేతృత్వంలోని వర్గంగానీ, మమతా బెనర్జీ (ప్రతివాది) నేతృత్వంలోని వర్గం కానీ, ఆల్? ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అనే పార్టీ పేరును ఉపయోగించడానికి అనుమతి లేదు. అలాగే ఇంతకు ముందు ఆ పార్టీకి కేటాయించిన పూలు, గడ్డి గర్తును ఉపయోగించడానికి కూడా ఈ రెండు వర్గాలకు అనుమతి ఉండదు" అని కమిషన్ స్పష్టం చేసింది.

**తీవ్రంగా ఖండించిన మమత వర్గం**

ఈసీ జారీ చేసిన ఈ ఉత్తర్వులను మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని పేర్కొంది. మరోవైపు రితబ్రత, అరూప్ రాయ్?ల వర్గం ఈసీ నిర్ణయాన్ని స్వాగతించింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ– మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీపై విమర్శలు గుప్పించింది. "టీఎంసీకి ప్రజల శాపం తగిలింది. గత 15ఏళ్లుగా బంగాల్? ప్రజలపై వారు సాగించిన హింసకు, వేధింపులకు ఇదే సరైన సమాధానం. వారికి ఇలా జరగాల్సిందే" అని ఆ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి దేబ్‌జిత్ సర్కార్ అన్నారు. బంగాల్ రాష్ట్రంలోని నందిగ్రామ్, రెజీనగర్ అసెంబ్లీ నియోజక వర్గాలకు అక్టోబర్ 6న ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈసీ తీసుకున్న తాజా నిర్ణయం మమత వర్గానికి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

# జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర ముఠా గుట్టురట్టు

జమ్మూకశ్మీర్ పోలీసులు ఓ ఉగ్రవాద ముఠా గుట్టురట్టు చేశారు. లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఒక పిస్టల్, మ్యాగజైన్, మందుగుండు సామగ్రితో పాటు రెండు చైనీస్ గ్రెనేడ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఈ నెట్‌వర్క్‌పై దర్యాప్తు ముమ్మరం చేశారు.

తమ దర్యాప్తులో, జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ, కోట్ చార్వార్ ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. వీరు ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడమే కాకుండా, రాజౌరీ–రేసి, పిర్ పంజాల ప్రాంతాల గుండా షోపియాన్ వరకు వారు వెళ్లడానికి సహాయపడ్డారని చెప్పారు. అంతేకాదు నిషేధిత ఎల్‌ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న లాజిస్టిక్స్ మాడ్యూల్‌లో ఈ ముగ్గురు అనుమానితులు భాగంగా ఉన్నారని పేర్కొన్నారు. వీరిపై రాజౌరీలోని ధర్మసాల్ పోలీసు స్టేషన్‌లో కేసు (ఎఫ్‌ఐఆర్ నెం.95/2026) నమోదు చేసినట్లు తెలిపారు. దీనిపై ప్రస్తుతం తాము సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. "ఉగ్రవాదుల మాడ్యూల్‌పై జరిపిన దర్యాప్తులో కీలక విషయాలు తెలిపాయి. కోట్ చార్వాల్‌కు చెందిన మహ్మద్ అజమ్, జాకీర్ హుస్సేన్, మహ్మద్ ముస్తాఖ్ అనే ముగ్గురు వ్యక్తులు నిషేధిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉన్న లాజిస్టిక్ సపోర్ట్ మాడ్యూల్?లో భాగమని తేలింది. 2023లో రియాసిలోని చస్సానాలో జరిగిన ఎన్?కౌంటర్? జరిగింది. అందులో పలువురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే అంతకుముందు ఆ ఉగ్రవాదులకు ఈ ముగ్గురు నిందితులు సాయం చేయడం, ఆశ్రయం కల్పించడం, వారి కోరుకున్న చోటుకు వెళ్లేందుకు సహకరం అందించారు" అని పోలీసులు తమ అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

**ఇద్దరు ఉగ్రవాదులు హతం**

కాగా, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సోహన్, ఖుబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్



జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జీవవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సెప్టంబర్ 16 (బుధవారం)న బ్రాటెల్ సోన్, ఖుబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.

**కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్**

అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. మరోవైపు జులై 8న ఓ ఎల్?ఈటీ ఉగ్రవాదిని ఎన్?కౌంటర్?లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్?ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్?పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించి ఆ ఉగ్రవాదిని మట్టుబెట్టాయి.

# పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

అరేబియా సముద్రంలో భారత యుద్ధ నౌకను పాకిస్థాన్ నౌక ఢీకొన్న ఘటనకు సంబంధించి ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను భారత్ తిరస్కరించింది. ఈ ఘటనపై పాకిస్థాన్ ఇచ్చిన సమాధానం ఏ మాత్రం సమంజసం కాదని పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఇరుపక్షాల మధ్య ఉన్న సంబంధిత ఒప్పందాల్లోని నిబంధనలను పాటించాలని సూచించారు.

"పాక్ నౌక చేసిన ప్రమాదకరమైన ఓవర్‌టేకింగ్ విన్యాసం, 1991 ఏప్రిల్ నాటి సైనిక విన్యాసాలకు సంబంధించి భారత్, పాక్? ఒప్పందంలోని ఆర్టికల్ 10ను ఉల్లంఘించింది. ఈ ఆర్టికల్ ప్రకారం సముద్రంలో నౌకాదళ విభాగాలు ఒకదానికొకటి మూడు నాటికల్ మైళ్ల పరిధిలో ఉండకూడదు. అంతేకాకుండా, సముద్రంలో నౌకలు ఢీకొనడాన్ని నివారించే అంతర్జాతీయ నిబంధనలను కూడా పాక్? ఉల్లంఘించింది."

ఉత్తర అరేబియా సముద్రంలో గస్తీలో ఉన్న 'ఐఎన్ఎస్ కోల్‌కతా' వద్దకు పాకిస్థాన్ నౌక 'పీఎన్ఎస్ హునైన్' ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ఈ ఘటన జరిగిందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఇప్పటికే పాకిస్థాన్ చార్జ్ డి అఫైర్స్‌కు భారత్ తీవ్ర నిరసన తెలిపింది. కాగా, ఈ ఘటనలో భారత నౌకకు ఎలాంటి పెద్ద నష్టం వాటిల్లలేదని, అది ప్రస్తుతం సముద్రంలోనే తన విధులను నిర్వర్తిస్తోందని జైస్వాల్ వెల్లడించారు.

**అసలేం జరిగింది?**

మంగళవారం రాత్రి, ఉత్తర అరేబియా సముద్రంలో భారత నౌక గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే, ఈ ప్రమాదంలో భారత్‌వైపు ఎలాంటి నష్టం వాటిల్లలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్ నౌక హునైన్ క్లాస్‌కు చెందినదని, భారత్‌ది యుద్ధనౌక అని



పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉందని, ఘటన తర్వాత రెండు నౌకలు దూరంగా వెళ్లాయని వర్గాలు తెలిపాయి.

**ఎర్ర సముద్రంపై భారత్ ఆందోళన**

మరోవైపు ఎర్ర సముద్ర ప్రాంతంలో భద్రతా పరిస్థితి తీవ్రతరం కావడంపై భారత్ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, ఆర్థిక ఆస్తులతో పాటు సౌదీ అరేబియా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకుని హౌతీలు జరిపిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి దాడులు ప్రాంతీయ భద్రతకు విఘాతం కలిగిస్తాయని రణ్‌ధీర్ జైస్వాల్ అన్నారు. హౌతీల దాడులు ప్రాంతీయ శాంతి, భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా బాబ్ అల్ మండబ్ జలసంధి గుండా నౌకాయాన స్వేచ్ఛకు ఇలాంటి పరిస్థితులు ముప్పుగా మారతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరిస్తారని భారత్ ఆశిస్తున్నట్లు చెప్పారు.

**బంగ్లాదేశ్ ఒప్పందాలపై**

గత అవామీ లీగ్ ప్రభుత్వం హయాంలో కుదిరిన 101 ద్వైపాక్షిక ఒప్పందాలను ఢాకాలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) నేతృత్వంలోని ప్రభుత్వం సమీక్షిస్తోందన్న వార్తలపైనా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ అంశానికి సంబంధించి కొన్ని మీడియా కథనాలను తాము చూశామని జైస్వాల్ తెలిపారు. అయితే బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి భారత్‌కు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని చెప్పారు. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక ఒప్పందాలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను భారత్ పరిశీలిస్తుందని తెలిపారు. అధికారికంగా సమాచారం అందిన తర్వాతే దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**మాల్దీవులకు ఆర్థిక సాయం**

మాల్దీవులకు భారత్ అందిస్తున్న అభివృద్ధి, ఆర్థిక సహాయంపై కూడా విదేశాంగ శాఖ వివరాలు వెల్లడించింది. మాల్దీవులు తన 150 మిలియన్ డాలర్ల ట్రెజరీ బిల్ ఫెసిలిటీని పూర్తిగా చెల్లించినట్లు తెలిపింది. ఆ దేశంపై ఉన్న ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకుందని వెల్లడించింది. ఇందులో భాగంగా ఐదేళ్ల కాలంలో సుమారు 45 మిలియన్ డాలర్ల వడ్డీ చెల్లింపులను భారత ప్రభుత్వం భరించిందని విదేశాంగ శాఖ పేర్కొంది. మాల్దీవులతో అభివృద్ధి, ఆర్థిక సహకారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, ఆర్థిక సహకారంలో భాగంగా పొరుగు దేశాలకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు వివరించింది.

## నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

నీట్ పరీక్షలో నిర్మాణాత్మక సంస్కరణలపై సలహాలు ఇచ్చేందుకు నందన్ నిలేకని నేతృత్వంలో ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ ఈ నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదికను సమర్పించే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్‌ూరా నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఋూూ జాయింట్ సెక్రటరీని ఆదేశించింది. ఈ మేరకు రెండు వారాల్లోగా పురోగతిని తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

నీట్ పరీక్ష నిర్వహణ కోసం శాశ్వత సిబ్బందితో కూడిన పటిష్టమైన, శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయడమే అత్యంత కీలకమని కోర్టు స్పష్టం చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చీూా కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన కేంద్రాన్ని తాము స్వయంగా సందర్శించి వ్యవస్థను పరిశీలిస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. "వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుందో లేదో, సిబ్బంది ఎలా ఉన్నారో చూడటానికి మేమే ఒక రోజు అక్కడికి వస్తాము. మొత్తం వ్యవస్థకు శాశ్వతత్వం ఉండటమే కీలకం అని మీరు తెలుసుకోవాలి. ఒక శాశ్వత స్థలం, శాశ్వత ఏర్పాట్లు ఉండాలి. కనీసం సగం మంది సిబ్బంది అయినా అక్కడ ఉండాలి. అందరూ డిప్యూటేషన్‌పై వచ్చినవారు కాకూడదు. శాశ్వత సిబ్బంది ఉండాలి. అప్పుడే ఒక శాశ్వత నిర్మాణం ఏర్పడుతుంది. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) కొత్తగా ఆధునీకరించిన కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వ్యవస్థను పరిశీలించాలని తాము భావిస్తున్నాం." అని ధర్మాసనం చెప్పింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) తరపున న్యాయవాది తన్వి దుబే దాఖలు చేసిన పిటిషన్‌తో సహా పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఆగస్టు 19న విచారించిన సుప్రీం, ఎన్‌టీఏలో సంస్కరణలను సంస్థాగతం చేయాల్సిన అవసరం ఉందని గమనించింది. ఇందుకోసం రాధాకృష్ణన్ ప్యానెల్, నీలేకని కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి తీసుకున్న చర్యల గురించి తమకు తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అంతకుముందు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం రేపిన వేళ కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యల్లో భాగంగా పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు కమిటీని ఏర్పాటు చేసింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందులో నందన్ నీలేకనితో పాటు మరో ఐదుగురు ఈ టాస్క్ ఫోర్సులో సభ్యులుగా నియమించారు. ఇస్రో మాజీ ఛైర్మన్ యస్. సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా ఉన్నారు.

**ప్రధాన బాధ్యతలు**

చీూా పరీక్ష వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం పరీక్షల్లో సాంకేతిక భద్రతను బలోపేతం చేయడం పేపర్ లీకులు, మాల్‌ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు కొత్త వ్యవస్థలు రూపొందించడం పరీక్షల నిర్వహణలో నిర్మాణాత్మక సంస్కరణలు సూచించడం డిజిటల్ భద్రత, అభ్యర్థుల ధ్రువీకరణ, డేటా రక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలు సిఫార్సు చేయడం భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలు పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం

## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం జరిగింది. ఉపఎన్నికలు జరగనున్న వేళ మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగిలింది. నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి బంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్గం అభ్యర్థి సంచిత ప్రధాన్ దేవ్ అనూహ్యంగా తప్పుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. తమ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్న నేపథ్యంలో, నందిగ్రామ్ ఉపఎన్నికలో కాంగ్రెస్?కు తాము పూర్తి మద్దతు ఇస్తామని మమత ప్రకటించారు. తన వర్గం అభ్యర్థి పోటీ నుంచి తప్పుకున్న కొద్ది గంటలకే ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తనకు సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. తామంతా కలిసికట్టుగా బీజేపీపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల కోసం మమతా నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరును 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును ఎన్నికల సంఘం శుక్రవారం కేటాయించింది. అదే సమయంలో ప్రత్యర్థి అరూప్ రాయ్ నేతృత్వంలోని వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు 'ఎన్వలప్' (కవరు) గుర్తును కేటాయించింది. టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తు విషయంలో ప్రత్యర్థి వర్గాల మధ్య తీవ్ర వివాదం నడుస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, తృణమూల్ కాంగ్రెస్‌కు సాంప్రదాయంగా ఉన్న ఎన్నికల గుర్తును తొలగించడాన్ని మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా ఖండించింది. ఈసీ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే సంచిత ప్రధాన్ దేవ్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడం బంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.


**అసలేం జరిగింది?**

నందిగ్రామ్ నుంచి మమతా వర్గం తరపున బరిలోకి దిగిన సంచిత ప్రధాన్ దేవ్ తన భర్త సత్యజిత్‌తో కలిసి బంగాల్ సచివాలయం 'నబన్న'కు వెళ్లారు. అక్కడ సీఎం సువేందు అధికారితో భేటీ అయ్యారు. సమావేశం ముగిసిన వెంటనే ఆమె తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. దీంతో ఉపఎన్నికలో నందిగ్రామ్ నియోజకవర్గంలో 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' వర్గానికి అభ్యర్థి లేకుండా పోయారు.

**'ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడమే బీజేపీ లక్ష్యం'**

మరోవైపు, ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడం, బలహీనపరచడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని మమత ఆరోపించారు. అలాగే, 28 ఏళ్లుగా ఉన్న తమ పార్టీ అధికారిక గుర్తును ఈసీ ఏ విధంగా స్తంభింపజేస్తుందని ప్రశ్నించారు. ఆ పరిణామాన్ని "ప్రజాస్వామ్యానికి చీకటి రోజు"గా మమతా అభివర్ణించారు. 'గత 28 ఏళ్లుగా, అంటే ఆరంభం నుంచి తమ వద్ద ఉన్న గుర్తును వారు (ఈసీ) ఎలా స్తంభింపజేయగలరు?' అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో టీఎంసీలోని తిరుగుబాటు నేతలు బీజేపీకి పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేవలం బంగాల్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్నికలను అపహాస్యం చేసిందని ఆరోపించారు. నిన్నటి దాకా తమ పార్టీ గుర్తుపై ఎన్నికై గెలిచిన వారే నేడు అదే గుర్తును సవాల్ చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, "ముందు ఉద్ధవ్ ఠాక్రే పార్టీని, ఆ తర్వాత ఎన్‌సీపీని విచ్ఛిన్నం చేశారు. ఇప్పుడు మాపై పడ్డారు. టీఎంసీ పేరు, దాని గుర్తును నిలవనివ్వనని సువేంధు అధికారి గతంలోనే చెప్పారు. కానీ, వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారికి మేం తలవంచం" అని మమతా ఆరోపించారు. కాబట్టి, నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, 'ఇండి కూటమిని బలోపేతం చేయడానికి' తమ పార్టీ నిర్ణయించిందని మమత స్పష్టం చేశారు.

## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి శుక్రవారం రోజు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ 76వ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17) సందర్భంగా ఆయనకు యూఏఈ అధ్యక్షుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్ కాల్‌లో ఇరువురు నేతలు పశ్చిమాసియా ప్రాంత పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇదే సమయంలో భారత్– యూఏఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపైనా చర్చించారు. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి కార్యాలయం (ూమీూ) ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. మోదీ గురువారం రోజు 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఇరు నేతల మధ్య ఈ ప్రత్యేక సంభాషణ జరిగింది. పీఎంఓ ప్రకారం, ఈ సంభాషణ సందర్భంగా పశ్చిమాసియాలోని తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలలో తమ నిరంతర సహకారం, సమన్వయాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్నట్లు నేతలు పునరుద్ఘాటించారు.

# పోర్టు ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

-మొదటిపేజీ తరువాయి

తీర్చిదిద్దడంతో పాటు, తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థను (ఎకో సిస్టమ్) నిర్మించాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

### నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్–5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కడప జిల్లా -- రూ.950 కోట్ల పెట్టుబడి -- 90 ఉద్యోగాలు.
2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ -- నంద్యాల జిల్లా -- రూ.168.56 కోట్లు -- 600 ఉద్యోగాలు.
3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎం= టెర్రావాంట్ జీఎం) -- శ్రీ సత్యసాయి జిల్లా -- రూ.3,078 కోట్లు -- 1,300 ఉద్యోగాలు.



4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ -- కర్నూలు -- రూ.980 కోట్లు -- 250 ఉద్యోగాలు.
5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ -- విశాఖపట్నం -- రూ.100 కోట్లు -- 2,400 ఉద్యోగాలు.
6.డెలాయిట్ -- విశాఖపట్నం -- రూ.43.75 కోట్లు -- 2,500 ఉద్యోగాలు.
7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.9 కోట్లు -- 45 ఉద్యోగాలు.
8.వెరిడాటా హెల్త్ ఇంక్. -- అమరావతి -- రూ.4.5 కోట్లు -- 50 ఉద్యోగాలు.
9.క్వాన్ఫ్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.5 కోట్లు -- 30 ఉద్యోగాలు.
10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.35 కోట్లు -- 175 ఉద్యోగాలు.
11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 126 ఉద్యోగాలు.
12. శ్రిష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.100 కోట్లు -- 110 ఉద్యోగాలు.
13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.62 కోట్లు -- 300 ఉద్యోగాలు.
14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ -- మచిలీపట్నం -- రూ.8,000 కోట్లు -- 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష).
15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- పల్నాడు -- రూ.3,000 కోట్లు -- 2,000 ఉద్యోగాలు.
16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. -- శ్రీసిటీ, తిరుపతి -- రూ.150 కోట్లు -- 80 ఉద్యోగాలు.
17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ -- కుప్పం, చిత్తూరు -- రూ.215 కోట్లు -- 2,560 ఉద్యోగాలు.
18. దాల్మియా సిమెంట్ -- కడప -- రూ.395.23 కోట్లు.
19. అగర్వాల్ ఫౌండ్రీస్ -- నెల్లూరు -- రూ.549 కోట్లు -- 245 ఉద్యోగాలు.
20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.222.63 కోట్లు -- 300 ఉద్యోగాలు.
21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అనంతపురం -- రూ.254.06 కోట్లు -- 350 ఉద్యోగాలు.
22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- చిత్తూరు -- రూ.1,388.14 కోట్లు -- 1,000 ఉద్యోగాలు.
23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీ సిటీ, సత్యవేడు -- రూ.211.70 కోట్లు -- 30 ఉద్యోగాలు.
24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.530.65 కోట్లు -- 238 ఉద్యోగాలు.
25. హిందుస్థాన్ కోకా–కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- విజయనగరం, తిరుపతి -- రూ.1,127 కోట్లు -- 195 ఉద్యోగాలు.
26. గ్రాండ్ తిరుపతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి -- రూ.188.11 కోట్లు -- 851 ఉద్యోగాలు.
27. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 600 ఉద్యోగాలు.
28. జేఎల్ అసోసియేట్స్ -- కడప -- రూ.53.25 కోట్లు -- 314 ఉద్యోగాలు.

# వైసీపీకి భీమిలి టెన్షన్

**విశాఖపట్టణం :** భీమిలి వైసీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆ పార్టీని వీడటం పొలిటికల్ ఈక్వేషన్స్‌ను మార్చేస్తుంది. గ్రేటర్ విశాఖ పరిధిలో ఉన్న భీమిలి రాజకీయంగా చాలా ప్రాముఖ్యత ఉన్న నియోజకవర్గం. ఈ సెగ్మెంట్‌లో పట్టు పెంచుకోవాలని వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో ప్రయోగాలు చేస్తూ వస్తుంది. ఒక్క 2019లో పార్టీ వేవ్ వచ్చినప్పుడు మినహా.. 2014, 2024లో రెండుసార్లు ఫ్యాన్ పార్టీ ఇక్కడ ఓడిపోయింది. అయితే ఇప్పుడు చిన్న శ్రీను తర్వాత భీమిలిలో వైసీపీకి పెద్దదిక్కెవరు అనేది బిగ్ క్వశ్చన్ మార్క్‌గా మారింది. పార్టీ, క్యాడర్ లీడర్లను ముందుండి నడిపించడమే కాకుండా..చిన్న శ్రీను ప్లేస్‌ను రీప్లేస్ చేసే లీడర్ ఎవరు.? మళ్లీ కొత్త నేతను తెరపైకి తెస్తారా.? విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌ను వైసీపీ అధిష్టానం భీమిలికి షిఫ్ట్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది.కొత్త చట్టాలను పరిశీలించండివిశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఇప్పటిదాకా పది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే భీమిలిలో టీడీపీ ఏడు సార్లు గెలిచింది. కాంగ్రెస్ ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కోసారి గెలిచాయి. ఇక భీమిలిలో 2019లో వైసీపీ గెలిచినా రాజకీయంగా పట్టు సాధించలేకపోయింది. మూడు వర్గాలు ఆరు గ్రూపులు అన్నట్లుగా అంతర్గత కుమ్ములాటలతో సరిపెట్టారు. మరోవైపు భీమిలీ వైసీపీ నాయకత్వ బాధ్యతలు ఎవరికి ఇచ్చినా వారు తప్పుకోవడం నెగెటివ్ సెంటిమెంట్‌గా టాక్ నడుస్తోంది. దాంతో విశాఖ జిల్లాలో రాజకీయంగా ఎంతో కీలకమైన ఈ నియోజకవర్గంలో వైసీపీ ఇప్పుడు అయోమయంలో పడిపోయినట్లు అవుతోంది.భీమిలి ఇంచార్జ్‌గా 2024 డిసెంబర్‌లో చిన్న శ్రీనుకు బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధినాయకత్వం. దాదాపుగా రెండేళ్ల పాటు ఆయన పార్టీ బాధ్యతలను చూస్తూ వచ్చారు. అంగబలం అర్ధ బలం ఉండటంతో పాటు బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయన భీమిలిలో వైసీపీని పటిష్టం



చేసేందుకు ఎంతో కొంత శ్రమించారు. ఆయనే 2029 ఎన్నికల్లో భీమిలి నుంచి ఎమ్మెల్యేగా వైసీపీ తరపున చేస్తారని అంతా అనుకున్నారు. కానీ స్థానిక ఎన్నికల ముందే ఆయన సడెన్‌గా ఫ్యాన్ నీడ నుంచి బయటకు వచ్చి సైకిలెక్కేశారు. దాంతో లోకల్ ఫైట్ దూసుకొస్తున్న వేళ వైసీపీ ఇక్కడ నాయకత్వ లేమితో సతమతమవుతోంది. వైసీపీ గడచిన మూడు ఎన్నికల్లో ఇద్దరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చింది. అందులో 2014లో వైసీపీ నుంచి పోటీ చేసిన కర్రి రాము అయితే అప్పట్లో ఓడిపోగానే వైసీపీకి రాజీనామా చేశారు.రాజకీయ వార్తలు చదవండి2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన అవంతి శ్రీనివాస్ భీమిలి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో కూడా ఆయనే పోటీ చేశారు. తీరా ఓటమి చెందగానే పార్టీకి రాజీనామా చేశారు. ఆయన ప్లేస్‌లో చిన్న శ్రీనును ఇంచార్జ్‌గా పెడితే..సరిగ్గా స్థానిక ఎన్నికల వేళ ఆయన సైకిల్ ఎక్కేయడంతో వైసీపీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. లోకల్ బాడీస్‌లో ఏకగ్రీవాలు జరగనిచ్చే ముచ్చటే లేదని వైసీపీ అంటోంది. కానీ భీమిలీ సీటులో ఆ పార్టీకి ఇంచార్జే లేదు. ఒకవేళ ఇప్పటికిప్పుడు ఎవరిని తెచ్చిపెట్టినా కూడా ఆయన అందరికీ పరిచయం అయ్యేలోపే స్థానిక ఎన్నికల అయిపోతాయని అంటున్నారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన అన్ని విధాలుగా రాజకీయంగా పట్టు బిగించారు. దానికి తోడు భీమిలిలో జనసేన, టీడీపీ రెండూ కూడా బలంగా ఉన్నాయి. భీమిలి ఇంచార్జ్ విషయంలో వైసీపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి

## స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కొత్త బాధ్యతలు.

**విజయవాడ :** ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో కేర్ టేకర్లను నియమించనుంది. మొత్తం వి222 మందిని విద్యార్థుల సంరక్షణ కోసం నియామకం చేపట్టనుంది. ఈ హాస్టల్స్‌లో కేర్ టేకర్లుగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98 మంది మహిళా పోలీసులు, 124 మంది వీఆర్ఏలను నియమించాలని నిర్ణయించారు. త్వరలోనే వీరిని ఈ కేర్ టేకర్ పోస్టుల్లో నియమించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల సంరక్షణ కేర్ టేకర్లను నియమించనుంది. రాష్ట్రవ్యాప్తంగా కేర్ టేకర్లనుగా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న 98మహిళా పోలీసులు, 124మంది వీఆర్ఏలను నియమించాలని నిర్ణయించింది. ఈ కేర్ టేకర్ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తున్నారో ఇప్పటికే స్వర్ణ సచివాలయ అధికారులు బీసీ సంక్షేమశాఖ అధికారులకు నివేదిక పంపించారు. ప్రస్తుతం ఈ ఉద్యోగులంతా సర్ ప్రక్రియలో ఉన్నారు.. ఆ బాధ్యతలు ముగియగానే వసతి గృహాల్లో కేర్ టేకర్ విధుల్లో చేరనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 993 వసతి గృహాల్లో 85 వేల మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో 400కుపైగా హాస్టళ్లలో వార్డెన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వార్డెన్లకు రెండు, మూడు హాస్టళ్లకు ఇంఛార్జ్‌లుగా నియమించారు. ఈ సమస్యను గమనించిన ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా 222 మంది కేర్ టేకర్లను నియమించాలని నిర్ణయం తీసుకుంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల మహిళా పోలీసులు, వీఆర్ఏలు వార్డెన్ విధుల్ని నిర్వహిస్తారు. వసతి గృహాల్లో రోజూ మూడు పూటల విద్యార్థులకు అందుబాటులో ఉటంటారు.. వారందిరి పరిరక్షణ బాధ్యతల్ని కేర్ టేకర్లుగా వీరే నిర్వర్తించనున్నారు.హాస్టళ్లలో విద్యార్థులకు చిన్న చిన్న ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాల్ని ప్రభుత్వం సమకూరుస్తోంది. హ్యాంగర్లు, డ్రైయింగ్ హ్యాంగర్లు, బాత్‌రూంలో అవసరమైన వస్తువుల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని కోసం జిల్లా కలెక్టర్లకు రూ.4.95 కోట్ల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. అలాగే హాస్టల్స్‌లోకి దోమలు రాకుండా మస్కిటో ప్రూఫింగ్ ఏర్పాటు చేయిస్తోంది.. పారిశుద్ధ్య నిర్వహణకు శానిటేషన్ కిట్లు కూడా అందిస్తున్నారు. మొత్తం 16 జిల్లాలోని 130 హాస్టళ్ల పరిధిలో రూ.16.55 కోట్లు వెచ్చించి మరమ్మతులు చేయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఆదేశాలిచ్చింది. ఏపీపీఎస్సీ ద్వారా తొలిసారి అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అకడమిక్ పనితీరు, ఉన్నత విద్యాభ్యాసం, సర్వీసు అనుభవం, గ్రాడ్యుయేషన్ తర్వాత సీనియారిటీ ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు

## డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారానికి, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.

డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగంగా అగ్రిస్టాక్ అమల్లో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 60 లక్షల ?కవీ--ఓఐ అచీ లబ్ధిదారుల్లో 52.08 లక్షల మందికి ఉ్ఛటర్ఘుట ఐఈలు సష్టించి 86.8 శాతం ప్రగతి సాధించామన్నారు. ఖరీఫ్--2026లో డిజిటల్ పంటల సర్వే ద్వారా సుమారు 68 లక్షల మంది రైతులకు చెందిన 97 లక్షల ఎకరాల పంట విస్తీర్ణాన్ని నమోదు చేశామని తెలిపారు. ఈ డేటాను పంట విస్తీర్ణం, దిగుబడి అంచనాలకు వినియోగిస్తున్నామని, అగ్రిస్టాక్‌ను ఎరువుల పంపిణీ, వీ?క కొనుగోళ్లు, ఉత్పత్తి అంచనాలు, ?కవీఊఆ్గతో అనుసంధానం చేస్తున్నామని వివరించారు.

సమగ్ర డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగించాలని మంత్రి కోరారు. భూ రికార్డుల అనుసంధానంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, జియో--రిఫరెన్స్ చేసిన గ్రామ పటాల ధ్రువీకరణను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అగ్రిస్టాక్ ఆధారిత కొనుగోళ్లు, పంటల బీమా తదితర సేవల కోసం వివిధ శాఖల మధ్య డేటా అనుసంధానాన్ని మరింత సులభతరం చేయాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ పప్పుధాన్యాల సాగులో రాష్ట్రం దాదాపు 99 శాతం లక్ష్యాన్ని సాధించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణం సుమారు 3.4 లక్షల హెక్టార్లు కాగా కంది, మినుము, పెసర పంటల్లో కొన్ని లక్ష్యాలను మించి సాగు నమోదైందన్నారు. పప్పుధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ కింద కంది, మినుముల 100 శాతం కొనుగోలుకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. స్వల్పకాలిక, కరువును తట్టుకునే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పశు గ్రాస పంటలను ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన పంటలకు ప్రభుత్వపరంగా బైబ్యాక్ భరోసా కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పంటల బీమా నమోదును ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టడంతో రైతుల నుంచి భారీ స్పందన లభించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మొత్తం 44 లక్షల దరఖాస్తులు అందగా, వీరిలో 18.83 లక్షల మంది రుణ రైతులు, సుమారు 26 లక్షల మంది రుణేతర రైతులు ఉన్నారని చెప్పారు. గత ఏడాది సుమారు 2 లక్షలుగా ఉన్న రుణేతర రైతుల నమోదు ఈ ఏడాది 26 లక్షలకు పెరగడం విశేషమన్నారు. సుమారు 17 లక్షల హెక్టార్లకు దాదాపు రూ.16 వేల కోట్ల బీమా రక్షణ కల్పించామని, మొత్తం ప్రీమియం సుమారు రూ.630 కోట్లు కాగా రైతుల వాటా దాదాపు రూ.270 కోట్లుగా ఉందని వివరించారు.

## అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్, అసెంబ్లీపై స్పైయర్ టవర్

-మొదటిపేజీ తరువాయి

రూ.1548 కోట్లతో టెండర్లు పిలిచేందుకు అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండో దశ భూసమీకరణలోనూ ఎకరం కంటే తక్కువ భూమి ఉన్న చిన్న రైతులకు కూడా యాన్యుటీ చెల్లించే ప్రతిపాదనకు సమావేశం ఆమోదం తెలిపింది. దీంతో పాటు, హోటళ్లు, పాఠశాలలకు భూములు కేటాయిస్తూ మంత్రుల కమిటీ చేసిన సిఫార్సులకు కూడా అంగీకారం లభించింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాజధాని పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విజయవాడ, గుంటూరు సహా సమీప ప్రాంతాలను కలుపుతూ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఒక సమగ్ర మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ సిటీగా అభివృద్ధి చేస్తామని, భవిష్యత్ రెవెన్యూ మోడల్స్‌పై అధ్యయనానికి ఓ కమిటీని నియమిస్తామని తెలిపారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరాలను కలిపి అమరావతి ఒక మెగా సిటీగా రూపుదిద్దుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమరావతి బ్రాండ్‌ను దేశ, విదేశాల్లో మార్మోగేలా విస్తృత ప్రచారం చేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఇటీవల లడఖ్‌లో ఓ బాలుడు మన రాష్ట్ర బైకర్‌ను 'అమరావతి నుంచి వచ్చారా' అని అడగడమే ప్రజల మనసుల్లో రాజధాని ఎంతగా నాటుకుపోయిందో చెప్పడానికి నిదర్శనమని అన్నారు. "ప్రతీ పౌరుడూ ఇది నా నగరం అని భావించేలా అమరావతిని తీర్చిదిద్దాలి" అని ఆయన పేర్కొన్నారు. నగరంలో 50 శాతం పచ్చదనం, బయోడైవర్సిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని, కొండలు, నీటి వనరులను సుందర ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి బ్లూప్రింట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

### కీలక నిర్ణయాలు ఇవే..

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి.

కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ–జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

### సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాటర్న్‌కు ఆమోదం తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 35 ఏళ్ల విధేయతకు గుర్తింపు ఎప్పుడు?

**ఎర్రగొండపాలెం టీడీపీలో స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలంటున్న కార్యకర్తలు**

**ఎర్రగొండపాలెం : సెప్టెంబర్ 19**

**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
"పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇస్తాం.. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను గుర్తిస్తాం" అని తెలుగుదేశం పార్టీ నాయకత్వం చెబుతున్న మాటలు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఆచరణలోకి రావాలంటూ పార్టీ శ్రేణుల్లో చర్చ మొదలైంది. ముఖ్యంగా స్థానికంగా సుదీర్ఘకాలంగా పార్టీతో అనుబంధం కొనసాగిస్తున్న సీనియర్ నాయకుడు "డాక్టర్ మన్నె రవీంద్ర" కు కీలక బాధ్యత అప్పగించాలనే డిమాండ్ కార్యకర్తల నుంచి వినిపిస్తోంది. స్థానిక నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలి...

ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీకి ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నప్పటికీ కీలక పదవుల విషయంలో స్థానికులకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే అభిప్రాయం కొందరు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. గతంలో నియోజకవర్గంలో పార్టీ అంతర్గత విభేదాలపై కూడా బహిరంగ చర్చలు జరిగిన నేపథ్యంలో, స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పార్టీ కేడర్‌ను మరింత సమన్వయపరచాలనే వాదన వినిపిస్తోంది.

**"35 ఏళ్లుగా పార్టీతోనే ఉన్న నాయకుడికి గుర్తింపు కావాలి"**

టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీతో అనుబంధం కొనసాగిస్తూ, నియోజకవర్గంలో వివిధ సందర్భాల్లో కార్యకర్తలకు అందుబాటులో ఉన్న నాయకుడిగా "డాక్టర్ మన్నె రవీంద్ర" ను పార్టీ శ్రేణులు ప్రస్తావిస్తున్నాయి. ఆయన గతంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్న సందర్భాలు కూడా నమోదయ్యాయి.

"పదవులు వస్తేనే నాయకత్వానికి విలువ కాదు.. పదవి లేకున్నా పార్టీ కోసం నిలబడిన వారిని గుర్తించినప్పుడే కార్యకర్తల్లో నమ్మకం పెరుగుతుంది" అని పలువురు టీడీపీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

**జడ్పీ చైర్మన్ పదవిపై ఆశలు....**

ప్రస్తుతం స్థానిక సంస్థల నేపథ్యంలో జడ్పీ చైర్మన్ వంటి కీలక పదవుల విషయంలో పార్టీ అధిష్ఠానం స్థానిక నాయకుల అనుభవం, పార్టీకి చేసిన సేవ, కేడర్‌తో ఉన్న అనుబంధం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

"డాక్టర్ మన్నె రవీంద్ర" కు జడ్పీ చైర్మన్ పదవి ఇవ్వాలన్నది తమ అభిప్రాయమని కొందరు పార్టీ శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. ఇది కేవలం ఒక వ్యక్తికి పదవి ఇవ్వాలనే డిమాండ్ మాత్రమే కాదని, సుదీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన స్థానిక నాయకులకు గుర్తింపు ఇవ్వాలనే సందేశంగా చూడాలని వారు పేర్కొంటున్నారు.

**"స్థానికులకు అవకాశం ఇస్తే కేడర్‌లో కొత్త ఉత్సాహం"**

వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు వంటి స్థానిక సంస్థల పదవుల్లోనూ స్థానికంగా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని టీడీపీ శ్రేణులు కోరుతున్నాయి. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కష్టపడిన నాయకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తే కేడర్‌లో మరింత ఉత్సాహం వస్తుందని వారు




చెబుతున్నారు.

**అధిష్ఠానం నిర్ణయంపైనే దృష్టి...**

ఇక ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో స్థానిక నాయకత్వానికి ఎంత ప్రాధాన్యం దక్కుతుంది? సుదీర్ఘకాలంగా పార్టీతో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారు? "డాక్టర్ మన్నె రవీంద్ర" కు జడ్పీ చైర్మన్ వంటి కీలక బాధ్యత దక్కుతుందా? అనేది ఇప్పుడు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

"పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తిస్తామని చెప్పే అధిష్ఠానం.. ఆ మాటలను ఎర్రగొండపాలెం విషయంలో ఎలా ఆచరణలో చూపిస్తుంది?" అన్నదే ప్రస్తుతం స్థానిక టీడీపీ కార్యకర్తల ప్రధాన ప్రశ్నగా మారింది.

# ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం

**పెండింగ్ దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కరించాలి.. బీఎల్‌వోల క్షేత్రస్థాయి పరిశీలనపై ప్రకాశం జిల్లా కలెక్టర్ దృష్టి**

**ఒంగోలు : సెప్టెంబర్ 19 (ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ "పి.రాజాబాబు" అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీ ఈ ఓ) వివేక్ యాదవ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్షించారు. ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు చేర్చడం, తొలగింపులు, వివరాల మార్పులకు సంబంధించి అందిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఒక ఓటరు పేరు తొలగించే సందర్భంలో సరైన కారణాలు, సంబంధిత ధ్రువీకరణలు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల ఫొటోల నాణ్యతపైనా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జాబితాలో స్పష్టమైన ఫొటోలు ఉండేలా చర్యలు తీసుకోవడంతోపాటు, ఓటర్ల వివరాల్లో పొరపాట్లు లేకుండా పరిశీలన జరపాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మరో రెండు రోజుల్లో పూర్తి చేసేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీ ఎల్ వోలు) కీలక పాత్ర పోషిస్తున్నందున వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కేవలం కార్యాలయ స్థాయిలో దరఖాస్తుల పరిశీలనకు పరిమితం కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను నిర్ధారించడం ద్వారా ఓటర్ల జాబితా మరింత విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొత్తంగా "సర్" ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడటం, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం సరిచేయడం, ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించడం కీలకంగా మారింది. ఎన్నికల ప్రక్రియపై



ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే ఓటర్ల జాబితా సవరణలో ప్రతి దశలోనూ నిబంధనలకు అనుగుణమైన పరిశీలన, క్షేత్రస్థాయి ధ్రువీకరణ, అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి. ఈ దిశగా ప్రకాశం జిల్లాలో "సర్" ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడంపై కలెక్టర్ దృష్టి సారించారు.

# గ్రేస్ మందిర్ యూత్ ఆధ్వర్యంలో , వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..

**జీలుగుమిల్లి..( మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి మండల కేంద్రంలోని గ్రేస్ మందిర్ యూత్ పాస్టర్ ఎజ్రా శాస్త్రి ఆధ్వర్యంలో, జంగారెడ్డిగూడెం మమతా హాస్పిటల్ వైద్య బృందం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని, శ్రీ సూర్య బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే బాలరాజు పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలకు తగిన సూచనలు మరియు మందులు అందించాలని వైద్యులను కోరారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి రక్తదానం ద్వారా ప్రాణదానం చేయడం ఎంతో గొప్ప సేవ అని అన్నారు. యువత



రక్తదాన కార్యక్రమాల్లో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవా



సంస్థలు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో పాస్టర్ బి. ఎజ్రా శాస్త్రి, గ్రేస్ మందిర్ యూత్ సభ్యులు, కూటమి నాయకులు పద్దం వెంకటకృష్ణ, నెలటూరి మోహన్,, డాక్టర్ లు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు..

# డీజేలకు నిబంధనల మేరకు అనుమతులు

**యువత విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి**

**శబ్ద కాలుష్యానికి తావులేకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచన**

అద్దంకి : సెప్టెంబర్ 19
**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా డీజే సిస్టమ్‌ల వినియోగానికి అనుమతులు మంజూరు చేయాలంటూ యువత చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. యువత విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తో మాట్లాడి, ప్రభుత్వ నిబంధనలకు లోబడి డీజే సిస్టమ్‌లకు అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎస్పీ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని అనుమతుల మంజూరుకు చర్యలు చేపట్టారు. అనుమతులు లభించినప్పటికీ డీజే సిస్టమ్‌ల వినియోగంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. నిర్ణయించిన శబ్ద పరిమితిని దాటకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భక్తి, ఉత్సాహంతో పాటు ప్రజా శాంతి, శబ్ద కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తూ వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు.



# వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న గడ్డమణుగు, పసుపులేటి



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాలు భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని మాజీ జెడ్పిటిసి, జనసేన సీనియర్ నాయకులు, ద్వారక తిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో, స్థానిక రామన్నపాలెం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను రవికుమార్, రాము దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావన, ఆధ్యాత్మిక చింతనలను పెంపొందిస్తాయని అన్నారు. ఉత్సవాల ముగింపు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో చిర్రి శ్రీను, ఉలవలముత్యం, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, చిట్టిబొమ్మ శ్రీనివాస్, నారగాని బుజ్జి, కొప్పుల దుర్గారావు, అఖిల్, ఉలవల శివ, చేబత్తుల అంజి, బొంతు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# కూటమి నాయకులందరూ సమన్వయంతో పని చేయాలి...


**ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల పరిశీలకులు పంచుమర్తి అనురాధ**





**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 18** పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం లో పోలవరం నియోజకవర్గం టిడిపి, ఏపి ట్రైకర్ చైర్మన్ ఇంచార్జ్ బోరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిదులుగా ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల పరిశీలకులు పంచుమర్తి అనురాధ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏపి క్రీడా ప్రాధికార డైరెక్టర్ పోలవరం నియోజకవర్గం టిడిపి నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు సంయుక్తంగా మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసే పోలవరం నియోజకవర్గ పరిధిలో 7 జడ్పీటీసీలు, 7 ఎంపీపీలు, 92 ఎంపిటిసిలు 101 పైగా సర్పంచ్ల స్థానాలను కూటమి నాయకులందరూ సమన్వయంతో పనిచేసి గెలిపించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏడు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్నా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నూకాలమ్మ ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు




**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 18 ( మీ వార్త ప్రతినిధి ):**
పట్టణానికి ఉత్తరాన కొలువైయున్న పట్టణ ఇలవేల్పు దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారు శుక్రవారం పురస్కరించుకుని విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాబోయే రోజుల్లో అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించే అవకాశం ఆలయకమిటీ ఏర్పాటు చేయనున్నదని ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ(పండు) తెలియజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబు తో కూడిన ఆలయ కమిటీ నిర్వహణలో ప్రధానార్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ నేతృత్వములో నిత్య పూజా కైంకర్యాలు పంచామృత అభిషేకాలు కర్పూర హారతితో కూడిన ఏకాదశ ఆరతి పూజలు మరియు సాయం సంధ్యా ఆరతి పూజలు జరిగాయని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు. ది.26.9.26 స్థిరవారం సాయంత్రం నాలుగు గంటల నుండి లోక కళ్యాణార్థం 92వ చండీ హోమం నిర్వహించుటకు శరవేగంగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ చండీ హోమంలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించి, ఆలయ కార్యాలయం నందు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. శ్రీ నూకాంబిక ప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు చిట్లూరి సుబ్బారావు నేతృత్వంలో పులిహోర ప్రసాద వితరణ చేశామని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రొంగల దేవీ ప్రసాద్ దంపతులు పోలుపర్తి రాము,చింతకాయల అచ్చిరాజు, త్రిపుర రమేష్ తదితర పట్టణ ప్రముఖులు పాల్గొని ప్రసాద వితరణ చేసి కార్యక్రమాలను విజయవంతం చేశారనీ ఆలయ మేనేజర్ తెలియజేశారు.

# స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం: కలెక్టర్ "విజయ సునీత"**

**త్రిపురాంతకం : సెప్టెంబర్ 19**

**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)** త్రిపురాంతకం మండలంలోని దుపాడు, మేడపి గ్రామాల్లోని 'స్వర్ణ గ్రామ' కార్యాలయాలను మార్కాపురం జిల్లా కలెక్టర్ "ఎం.విజయ సునీత" ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, భూ సర్వేలు, పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.



ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం మరింత పెరిగేలా పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో స్వీకరించి, వాటి డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూ రీ-సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైనేజీల శుభ్రత, చెత్త సేకరణ నిరంతరంగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. దోమల నివారణ చర్యలను ముమ్మరం చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవల అమలు తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ "ఎం.విజయ సునీత" అధికారులను ఆదేశించారు.

# ప్రజా ఫిర్యాదులను అత్యంత పగడ్బందీగా పరిష్కరించాలి

**పెద్దాపురంలలో నిర్వహించిన ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమాని 59 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**పెద్దాపురం సెప్టెంబర్ 18న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద అందిన అర్జీలను అత్యంత పగడ్బందీగా,ప్రత్యేక దృష్టి తో పరిష్కారంచాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గం స్థాయిలో పెద్దాపురం మండలం ఎంపీడీవో నిర్వహించిన 'ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. ఇతర అధికారులతో కలిసి పాల్గొని, ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వయంగా స్వీకరించారు.ఈ కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామ స్వామి,పౌరసరఫరాల సంస్థ సభ్యులు తుమ్మల పద్మజ లక్ష్మి ఇతర ప్రజా ప్రతినిధులుహాజరైయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు సార్లు శుక్రవారం ఆ నియోజక వర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా పెద్దాపురం నియోజక వర్గ స్థాయిలో ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని వరుసగా మూడో వారం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం కింద అందిన అర్జీల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి,అత్యంత పకడ్బందీగాపరిష్కరించాలన్నారు. వివిధ శాఖలను



నమోదు అయిన అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 59 అర్జీలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఇవన్నీ కూడా ప్రధానంగా భూవివాదాలు, రీసర్వేలో గతంలో జరిగిన సమస్యలు, పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్లు, తాగు నీరు,వ్యవసాయం అంశాల పై వచ్చాయన్నారు. వీటితోపాటు గత రెండు వారాలుగా నమోదైన వాటన్నింటినీ అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ప్రజలు సంతృప్తి స్థాయి పెంచేలా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎంపీడీవో కెవీ. సూర్యనారాయణ, తహసీల్దార్ పి.శ్రీనివాసు, నియోజకవర్గంలోని ఇతర మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంకా మోగిద్దాం --గొల్లపల్లి అమూల్య

**రాజోలు సెప్టెంబర్ 18( మీ వార్త విలేఖరి రవి).** రాజోలు టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య గారి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు శివకోటి గ్రామంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద 46వ. వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కేడర్ విత్ లీడర్" కార్యక్రమం నిర్వహించారు. కేడర్ విత్ లీడర్ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ వస్తుందని దాన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారని, మన కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని పెన్షన్ల ప్రక్రియ కూడా కొనసాగుతుందని వీటన్నిటిని ప్రజలలోనికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్డీఏ కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులు గెలుపుకు కృషి చేసి విజయ డంకా మోగిద్దామని కార్యకర్తలను నాయకులను ఉత్తేజపరిచారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, కూటమి శ్రేణులు వివిధ సమస్యలు పైన మరియు సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి



తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, లంకే శ్రీనివాసరావు, మండలం పార్టీ అధ్యక్షులు అనుచూరి సునీత రామ పురుషోత్తం, బోనం బాబు, అడబాల సాయిబాబా, తాడి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పోలమూరి శ్యాంబాబు, ఆరుమిల్లి భాను, గోనిపాటి రాజు, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు కడలి ఏడుకొండలు, కటికిరెడ్డి సత్యనారాయణ, జంపన వెంకట సత్యనారాయణ రాజు, కొల్లాబత్తుల కడలి వెంకటరత్నం, పంగం సుధాకర్, ఉండ్రాజవరపు బాబురావు, చెల్లుబోయిన నాగబాబు, గెద్దాడ వెంకటేశ్వరరావు, భూపతిరాజు రంగరాజు, పి. సత్యనారాయణ, బూత్ కన్వీనర్ కట్టా శ్రీనివాస్, ముగ్గు పెద్దిరాజు, చిట్టాల సూర్యనారాయణ, ఆదినారాయణ, బొంతు శ్రీనివాస్, వడ్డి ఛత్రపతి, చింతపల్లి నాగలక్ష్మి, యువనాయకులు జిల్లెళ్ళ పావెల్ రెడ్డి, పితాని దుర్గాప్రసాద్, కడలి రమేష్, చిట్టూరి సంతోష్, ముత్యపల్లి సురేష్, భద్ర, గొల్ల జస్పాల్, చిగురుపాటి ఆనంద్, పొన్నాల విజయ్ దంపతులు మరియు వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు వివిధ పార్టీ పదవులలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం..

**ఘన వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల విభజనపై విద్యార్థులకు విస్తృత అవగాహన..**

**మండల విద్యాశాఖ అధికారి ఎల్ సత్యనారాయణ.**

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 18**పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి ఎల్ సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం 'స్వచ్ఛతా హి సేవా -2026' కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ జి. ప్రసంగి రాజు పాల్గొని ప్రసంగించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2026 పై ఆయన మాట్లాడుతూ వ్యర్థాల వేరుచేసే విధానంలో "అబ్ దో నహీ, చార్" విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. తడి, పొడి, ప్రమాదకరమైన మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారా మాత్రమే పర్యావరణాన్ని కాపాడుకోగలమని వివరించారు.మండల వైద్యశాఖ



అధికారి ఎల్. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతను అలవర్చుకోవాలని, పాఠశాలలో పారిశుధ్యం, వర్షపు నీటి సంరక్షణ మరియు నీటి పొదుపుపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడిఒ రవి కుమార్ వర్మ సరియం రామకృష్ణ పర్యావరణ పరిరక్షణ మరియు స్వచ్ఛత ఆవశ్యకతపై ప్రసంగించారు. తొలుత అతిథులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ కలిసి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.



ఈ కార్యక్రమంలో పోలవరం పంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణనాథుని ఊరేగింపు



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 18 ( మీ వార్త ప్రతినిధి ):**మండలంలోని లక్కవరం గ్రామంలో సొసైటీ సమీపంలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఐదో రోజు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారిని విష్ణుమూర్తి వాహనంపై అలంకరించి గ్రామంలో ఊరేగించారు. తాళమేళాలు, డబ్బుల వాయిద్యాల నడుమ, భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుని ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. ఉదయం నుంచే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అనంతరం విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైన గణపతిని విష్ణు వాహనంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు ఈ ఉత్సవ ఏర్పాట్లలో పాల్గొన్నారు.

# గూడూరు సాయి వృద్ధాశ్రమం నందు సేవా సంకల్ప అభియాన్

**బిజెపి గూడూరు మండల అధ్యక్షులు కోలపల్లి రజనీ కుమార్ ఆధ్వర్యంలో**



**గూడూరు సెప్టెంబర్ 18(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెడన నియోజకవర్గం గూడూరు మండలం లోని సాయి వృద్ధాశ్రమం నందు భారతీయ జనతా పార్టీ గూడూరు మండల అధ్యక్షులు కోలపల్లి రజిని కుమార్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుశ్రీ ఆలపాటి లక్ష్మీనారాయణ రావు జిల్లా సెక్రెటరీ ఇల్లూరి నాగబాబు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండ్రెడ్డి నాగ రామాంజనేయులు కిసాన్ మోర్చా సోషల్ మీడియా కోకన్వీనర్ జంపాల వెంకట బాలకృష్ణ జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ లంకపల్లి నాగమల్లేశ్వరరావు వృద్ధులకు పండ్లు పంచి పెట్టడం మరియు మోడీ గారు దేశానికి చేసిన సేవలను కొనియాడటం జరిగినది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వేమవరం లో శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ

**శ్రీ కలిదిండి కృష్ణంరాజు శ్రీమతి కనక దుర్గ దంపతులు**

**గుడివాడ సెప్టెంబర్ 18(మీ వార్త ప్రతినిధి)** శ్రీమాత్రే నమః కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుచున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలు తాడినాడవాస్తవ్యులు శ్రీ కలిదిండి కృష్ణంరాజు శ్రీమతి కనక దుర్గ



దంపతులు అన్న ప్రసాద వితరణ కి సహకరించిన దాతలను దేవస్థానం చైర్మన్ శ్రీ ఈడే మోహన్ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదములు అందజేసినారు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ మన్నెం వీర నాగేంద్ర రావు పాల్గొన్నారు.

# ముమ్మిడివరంలో జియుకె ట్రెండ్జ్ ఫ్యాషన్ స్టోర్ ప్రారంభించిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్



**ముమ్మిడివరం సెప్టెంబర్ 18 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం పెద్ద వంతెన సమీపంలో జియుకె ట్రెండ్జ్ ఫ్యాషన్ స్టోర్ ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్.మా షాప్ లో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కిడ్స్ వేర్,(బాయ్స్ & గర్ల్స్)శారీస్,డిజైన్ శారీస్,పార్టీ వేర్ డ్రెస్సస్,ఫ్యాన్సీ మరియు ట్రెండింగ్ డ్రెస్ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయని షాప్ నిర్వాహకులు తెలిపారు.అలాగే ఫ్యాషన్ జ్యువెలరీ,ఒన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు మరియు ఇతర వస్తువులు అందుబాటులో వుంటాయన్నారు.అన్ని వర్గాల వినియోగదారులకు సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులను అందించడమే మా లక్ష్యమన్నారు

# గూడూరు వివాహ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ మాజీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి



గూడూరు సెప్టెంబర్ 18(మీ వార్త ప్రతినిధి) కంకటావ అంబేద్కర్ నగర్ కాలనీ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన.. ఆంధ్రప్రదేశ్ మాజీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు గూడూరు మండలం కంకటవ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన మోహన్ రావు కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న నూతన వధూవరులను ఆశీర్వదించి తన సుభా ఆశీస్సులు తెలిపిన ఆంధ్రప్రదేశ్ మాజీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు . మరియు వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, కంకటావ కన్వీనర్ నాగేంద్రం. బొర్రా దుర్గారావు. సామ్సన్. రమేష్. అంబేద్కర్. శేఖర్ పార్టీ నాయకులు కార్యకర్తలు . స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఉప్పాల రాము యూత్.....

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బొలిశెట్టి: ఎంపీపీ వెంకటలక్ష్మి

**పెంటపాడు సెప్టెంబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం నియోజకవర్గంను ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నారని, తద్వారా అభివృద్ధి ప్రదాతగా ప్రజలతో కొనియాడబడుతున్నారని పెంటపాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్ అన్నారు. పెంటపాడు మండలంలోని ముదునూరు,రావికుంట, కస్పా పెంటపాడు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను ఎంపీడీవో ముప్పిడి వెంకటేశుతో కలిసి ఎంపీపీ శుక్రవారం ప్రారంభించారు. ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి సహకారంతో మండలంలో రూ. 38.5 లక్షలతో కొత్త రోడ్లు, డ్రైన్లు నిర్మించామన్నారు. ముదునూరులో రూ.పది లక్షలు, రావికుంటలో రూ.ఐదు లక్షలు, కస్పా పెంటపాడు లో రూ.23.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లను ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒక్క ఆకుతీగపాడు గ్రామానికే రూ. 5 కోట్లతో అభివృద్ధి చేశారంటే ఎమ్మెల్యే అభివృద్ధి ప్రధాత అని చెప్పడానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల



ఎన్నికలలో ఎమ్మెల్యే ఎవరినైతే సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులుగా ప్రకటిస్తారో వారి విజయానికి ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబీ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్నా ఆయన దృష్టికి తీసుకు వెళ్తే తక్షణమే పరిష్కారం చేసి చూపిస్తున్న గొప్ప నాయకుడు బొలిశెట్టి అన్నారు. అటువంటి నాయకుడి ఆధ్వర్యంలో పనిచేయడం తనకెంతో ఆనందదాయకంగా ఉందని బాబీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, ద్వారకాతిరుమల పాలకమండలి సభ్యురాలు కసిరెడ్డి మధులత,కూటమి నాయకులు మైలవరపు పెద్దబాబు,బూరాడ శ్రీనివాస్, బుద్ధన ధనరాజు, దాసం వెంకటేశ్వర్లు,మొఖమాట్ల సూరిబాబు,ఆకుల నాని, కొల్లూరి పండు,సురగాల రాంబాబు,తమటపు రాము, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హేమంత్, పంచాయతీ కార్యదర్శులు ముప్పిడి బుజ్జమ్మ,చిన్నే చంటిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దుర్గ,వెల్ఫేర్ అసిస్టెంట్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఆలయంలో వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూజలు....

పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**కృత్తివెన్ను సెప్టెంబర్ 18(మీ వార్త ప్రతినిధి)**
స్వామివారిని దర్శించుకుని, భక్తులతో కలిసి హోమ పూజలు చేసిన ఎమ్మెల్యే కాగిత, కూటమి నేతలు,పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు అభివాదాలు చేసిన...
ఎమ్మెల్యే,లోక కళ్యాణార్థం జరుగుతున్న హోమ పూజలో పాల్గొనడం సంతోషకరం:ఎమ్మెల్యే కాగిత ,ప్రజలందరిపై విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలు ఉండాలి..
కృత్తివెన్ను గణపతి యూత్... ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత
భక్తులకు భోజనం వడ్డిస్తూ అన్న సమారాధన ప్రారంభించిన నాయకులు..
కృత్తివెన్ను లో వేంచేసి ఉన్న శ్రీ గణపతి స్వామివారి ఆలయంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.
హోమ పూజల్లో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కాగిత, కూటమి నాయకులకు ఆలయ కమిటీ పెద్దలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కలిసి భక్తులతో హోమ



పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు ఎమ్మెల్యే కాగిత స్వామివారి చిత్రపటంతో సత్కరించారు. వేద పండితుల వేద ఆశీర్వచనాలు అందించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఎమ్మెల్యే కాగిత, అభివాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసం, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గణపతి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ కృత్తివెన్ను ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందిస్తున్న ఆలయ కమిటీ పెద్దలను అభినందించారు. వినాయక చవితి, గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలను ఆధ్యాత్మికంగా ఏకం చేసే వేడుకలని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కాగిత ఆకాంక్షించారు. గుడివాడలో ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని అన్నారు. వేద పండితులు అర్చక బృందం ఆధ్వర్యంలో హోమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు హోమగుండంలో పూర్ణాహుతి సమర్పించడంతో లక్ష్మీ గణపతి హోమ పూజలు ముగిశాయి. కృత్తివెన్ను లో ఐదవ రోజు విగ్నేశ్వర ఊరేగింపు అన్న సమారాధన నిమజ్జనం కార్యక్రమం జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాగిత, కూటమి నాయకులు భక్తులకు భోజనం వడ్డిస్తూ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కాగిత మరియు నాయకులకు కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ఆలయ కమిటీ పెద్దలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సకాలంలో స్పందించి యువకుడి ప్రాణాలు కాపాడిన మార్కాపురం జిల్లా పోలీసులు

ట్రాక్టర్ కొనివ్వలేదని కుటుంబ సభ్యులపై అలక..
కాలువలో దూకి ఆత్మహత్య చేసుకుంటానంటూ ఫోన్
సాంకేతిక పరిజ్ఞానంతో ఆచూకీ గుర్తించి కాపాడిన త్రిపురాంతకం పోలీసులు

త్రిపురాంతకం : సెప్టెంబర్ 19 (ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)
సకాలంలో స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించిన మార్కాపురం జిల్లా పోలీసులు ఆత్మహత్యకు యత్నించిన ఓ యువకుడి ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళితే.. యర్రగొండపాలెంకు చెందిన దూదేకుల సయ్యద్ మహమ్మద్ (24) ట్రాక్టర్ కొనివ్వలేదనే కారణంతో కుటుంబ సభ్యులపై అలిగి ఈ నెల 17వ తేదీ రాత్రి 10.11 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అనంతరం త్రిపురాంతకం సమీపంలోని ఎన్ఎస్పీ కాలువ వద్దకు చేరుకున్న అతను తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి, కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి ఫోన్ కట్ చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 112కు సమాచారం అందించారు. అప్రమత్తమైన కంట్రోల్ రూమ్ సిబ్బంది సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు చేరవేశారు. వెంటనే రంగంలోకి దిగిన త్రిపురాంతకం ఎస్సై శివరామయ్య, ఐటీ కోర్ టీం సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సయ్యద్ మహమ్మద్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. అనంతరం ఏఎస్ఐ సంజయ్, సిబ్బందితో



కలిసి ఎన్ఎస్పీ కాలువ వద్దకు చేరుకుని, ఆత్మహత్యకు పాల్పడేలోపే యువకుడిని చాకచక్యంగా కాపాడారు. అనంతరం సయ్యద్ మహమ్మద్‌కు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి, మానసికంగా ధైర్యం చెప్పారు. పరిస్థితిని కుటుంబ సభ్యులకు వివరించి, యువకుడిని వారి సంరక్షణకు అప్పగించారు. సకాలంలో స్పందించి తమ కుమారుడి ప్రాణాలను కాపాడిన పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో యువకుడి ప్రాణాలను కాపాడిన త్రిపురాంతకం ఎస్సై శివరామయ్య, ఏఎస్ఐ సంజయ్, పోలీసు సిబ్బంది, ఐటీ కోర్ టీం సభ్యులను మార్కాపురం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ అభినందించారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు..

ముగ్గురు విద్యుత్ శాఖ సిబ్బంది మృతి..
ఇద్దరికి తీవ్ర గాయాలు

**శంకరపట్నం :** కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారు నిజామాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖకు చెందిన ఐదుగురు సిబ్బంది కారులో వరంగల్ వైపు బయలుదేరారు. తాడికల్ గ్రామ శివారుకు చేరుకోగానే రహదారి పక్కన ఆగి ఉన్న లారీని కారు వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాద తీవ్రతకు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను నిజామాబాద్ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న శేఖర్, విశ్వేశ్వరరావు, పర్షిగా పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ప్రవీణ్, మురళిని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న హుజూరాబాద్ ఏసీపీ మాధవి, సీఐ శ్రీనివాస్, ఎస్సై శేఖర్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడంతో పాటు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీ వ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు

**అమరావతి :** డ్రగ్ కంట్రోల్ అధికారులు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగగా తనిఖీలు చేసారు. 100 మందుల దుకాణాల్లో తనిఖీలు.. అందులో 55 దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిం,చారు,. భారీగా ట్రామాడోల్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. , ఐదుగురు అరెస్ట్ అయ్యారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో పెద్దమొత్తంలో ట్రామాడోల్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు.. ఈ ఏడాది శ్రీలక్ష్మి శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ 20 వేల ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన 7,550 ట్రామాడెక్స్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకుననారు. ట్రామాడెక్స్ ఇంక్షన్లను జంగారెడ్డిగూడెం, మేడ్యానపు వరిగూడెం, వేగవరం, కుక్కునూరు తదితర ప్రాంతాల్లోని దుకాణాలు, వ్యక్తులకు సరఫరా చేసినట్లు గుర్తించారు. నకిలీ బిల్లులతో 5,200 ట్రామెక్ ఇంజక్షను డి.రూపా పెడ్డింటి మెడికల్ ఏజన్సీ కొనుగోలు చేసింది. 3,930 ఇంజెక్షన్లను తెలంగాణలోని ఓ మందుల దుకాణానికి విక్రయించినట్లు బిల్లులు డి.రూపా పెడ్డింటి మెడికల్

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో

జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆకస్మిక తనిఖీ



**గూడూరు: సెప్టెంబరు 18(మీ వార్త ప్రతినిధి)** వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై క్షుణ్ణంగా పరిశీలన,ప్రజలకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి శుక్రవారం గూడూరు మండలం, మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తరకటూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఓపీ రిజిస్టర్, రిఫరల్ రిజిస్టర్, డ్రగ్ రిజిస్టర్, ఎన్‌సీడీ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని ఎంఎల్‌హెచ్‌పీని అడిగి తెలుసుకున్నారు. హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతర ఫాలోఅప్, సంబంధిత వివరాల నమోదు ప్రక్రియపై ఏఎన్ఎంను ఆరా తీశారు. ఆశా కార్యకర్తలతో మాట్లాడిన కలెక్టర్, తమ పరిధిలోని ఏఎన్‌సీ, లెప్రసీ, టీబీ, అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు సంబంధించిన వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా రికార్డుల రూపంలో నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రాథమిక స్థాయిలోనే సమర్థవంతమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.ఎల్. దయాకర్, మల్లవోలు మెడికల్ ఆఫీసర్ డా. తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పైల సాంబశివ రావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుక



**రౌతులపూడి సెప్టెంబర్ 17 :( మీ వార్త న్యూస్ ప్రతినిధి )** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరియు ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభా రాజా ఆదేశాలు మేరకు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు దేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. దేశ ప్రజా సేవలో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి కృతజ్ఞతగా, ఆయన జన్మదిన సందర్భంగా "ఆశీర్వాద్ కా దియా" కార్యక్రమంలో భాగంగా దీపం వెలిగించిన పండగల నిర్వహించారు. ఆయన సుదీర్ఘకాలం పాటు దేశానికి సేవలు అందించాలని రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతనకల్ గ్రామంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన స్థానిక నాయకులు



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.** 18.9.2026 తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో వినాయక చవితి పర్వదిన నవరాత్రుల ఉత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటేశ్వరావు, అడపా అనీల్, వరికొల్లి వంశీ, వైస్ సర్పంచ్ తెనాలి సత్యం మరియు ముఖ్య నాయకులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని అన్నప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాగుల మీరా, పసుపులేటి ప్రభాకర్, అత్తులూరి శ్రీను, తమ్మినేని పాపారావు, కళ్యాణపు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వ భరోసాపై కృతజ్ఞతలు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** స్త్రీ శక్తి పథకం ద్వారా అతి తక్కువ ఖర్చుతో ప్రతిరోజూ 40,000 మంది మహిళలను ఉచితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన భరోసాపై కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి. రమణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో శుక్రవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఎలక్ట్రికల్ డిపోలలో ఆర్టీసీ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి, వారినే ఆ డిపోలలో కొనసాగించేందుకు అంగీకరించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే త్వరలో నిర్వహించనున్న సీసీఎస్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలకు సన్నద్ధమయ్యే విధంగా ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం అధ్యక్షులు మైలవరపు శరత్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలపాటి సూర్యచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి కె. నాగరాణి, విజయవాడ జోనల్ సెక్రెటరీ అడపా రామారావు, జిల్లా కార్యదర్శి కట్టా రామారావు, జిల్లా చైర్మన్ జి.సతీష్ బాబు, ఏలూరు జిల్లా అధ్యక్షులు జి. రామారావు, కార్యదర్శి బి. శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లాలోని ఏడు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# తుమ్మలపాలెంలో ఘనంగా రుద్ర అర్చన, సిందూర--కుంకుమార్చన

**గూడూరు సెప్టెంబర్ 18(మీ వార్త ప్రతినిధి)** దైవభక్తితో పాటు దేశభక్తి, సామాజిక సమరసతను పెంపొందించుకోవాలని పిలుపు గూడూరు మండలం తుమ్మలపాలెం గ్రామంలోని వినాయక ఆలయంలో శుక్రవారం రాత్రి రుద్ర అర్చన, సిందూర--కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 105 మంది మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహికంగా పూజలు నిర్వహించారు. వినాయక ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. మహిళలు భక్తిశ్రద్ధలతో,సిందూర--కుంకుమార్చనలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, కుటుంబాల ఆరోగ్యం, గ్రామాభివృద్ధి, సమాజంలో పరస్పర సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. మహిళల భాగస్వామ్యంతో సిందూర--కుంకుమార్చనలో 105 మంది మహిళలు ఒకేసారి పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు కేవలం భక్తులుగా పాల్గొనడమే కాకుండా, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా కుటుంబాల్లో సత్ప్రవర్తన, సంస్కారం, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను తదుపరి తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషించాలని నిర్వాహకులు పేర్కొన్నారు. సామూహిక పూజా కార్యక్రమాలు వ్యక్తిగత భక్తిని మాత్రమే కాకుండా గ్రామ ప్రజల మధ్య పరస్పర పరిచయం, ఆత్మీయత, ఐక్యతను కూడా పెంపొందిస్తాయని తెలిపారు. ఆలయాన్ని కేంద్రంగా చేసుకుని గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం సామాజిక సమరసతకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

**దైవభక్తి నుంచి సేవాభావం వైపు**

ఈ సందర్భంగా దైవభక్తి యొక్క అంతరార్థాన్ని వివరిస్తూ, భక్తి అనేది కేవలం పూజలు, ప్రార్థనలకే పరిమితం కాకుండా ధర్మాచరణ, సేవ, క్రమశిక్షణ, పరస్పర గౌరవం, బలహీన వర్గాల పట్ల సహానుభూతి వంటి విలువలకు ప్రేరణగా నిలవాలని నిర్వాహకులు అన్నారు. దైవాన్ని ఆరాధించే ప్రతి వ్యక్తి సమాజం పట్ల తన బాధ్యతను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉండటంతో పాటు సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక చైతన్యం, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

**దైవభక్తితో పాటు దేశభక్తి**

దైవభక్తి మనిషిలో ధర్మాన్ని పెంపొందిస్తే, దేశభక్తి దేశం పట్ల బాధ్యతను గుర్తు చేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. దేశం పట్ల గౌరవం, జాతీయ ఐక్యత, ప్రజా బాధ్యత, సమాజ సేవ వంటి అంశాలను చిన్ననాటి నుంచే పిల్లలు, యువతలో పెంపొందించాల్సిన అవసరం



ఉందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకుంటూనే ఆధునిక సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు. వందేమాతరం -- మాతృభూమికి వందనం

ఈ సందర్భంగా వందేమాతరం యొక్క ప్రాధాన్యతను కూడా ప్రస్తావించారు. మాతృభూమిని తల్లిగా భావించి ఆమె పట్ల గౌరవం, కృతజ్ఞత, దేశసేవా భావాన్ని వ్యక్తపరిచే జాతీయ గీతంగా వందేమాతరం భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో దైవభక్తితో పాటు మాతృభూమి పట్ల గౌరవాన్ని, జాతీయ ఐక్యతను, దేశభక్తి భావాన్ని కూడా పెంపొందించే ప్రయత్నాలు జరగాలని అన్నారు. "దైవభక్తి మనసును ధర్మం వైపు నడిపించాలి; దేశభక్తి మన అడుగులను సేవ వైపు నడిపించాలి" అనే భావనతో గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. సామాజిక సమరసతకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు,గ్రామాల్లో నిర్వహించే సామూహిక పూజా కార్యక్రమాలు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే అవకాశాన్ని కల్పిస్తాయని నిర్వాహకులు తెలిపారు. కుల, వర్గ, ఆర్థిక భేదాలకు అతీతంగా ప్రజలు ఒకే ఆలయ ప్రాంగణంలో భక్తితో పాల్గొనడం పరస్పర ఆత్మీయతను పెంచుతుందని అన్నారు. "అందరూ కలిసి ప్రార్థించడం, కలిసి సేవ చేయడం, కలిసి సమాజ అభివృద్ధికి కృషి చేయడం ద్వారా సామాజిక సమరసత మరింత బలపడుతుంది" అని పేర్కొన్నారు.

నిర్వాహకులకు డా. శ్రీనాథ్, పి వి ఎస్ నాయుడు అభినందనలు

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ మరియు జిల్లా ప్రభారి శ్రీ పి వి ఎస్ నాయుడు, కార్యక్రమ ప్రధాన నిర్వాహకులు శ్రీ కోడె వెంకటేశ్వరరావుతో పాటు ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

105 మంది మహిళలు సహా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తులందరికీ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థుల సహకారం, ఆలయ కమిటీ సభ్యుల సమన్వయం, నిర్వాహకుల కృషి, మహిళల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం వల్ల కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని పేర్కొన్నారు. ప్రముఖుల పాల్గొనడం,ఈ కార్యక్రమంలో శ్రీ కోడె వెంకటేశ్వరరావు, శ్రీ ప్రసన్న ఆంజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ వర్రె రాజశేఖర్, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీలన్ మల్లేష్, శ్రీ తోట ఉదయభాస్కరరావు, శ్రీ సుంకర శ్రీనివాసరావు, శ్రీ గంగుల నాగరాజు, శ్రీ సుంకర సురేష్, శ్రీ కొల్లిపర్ర రామమోహనరావు, శ్రీ కూనపురెడ్డి మోహనరావు, శ్రీ కోట ఉదయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. భక్తి -- దేశభక్తి -- సేవతుమ్మలపాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమం దైవభక్తి, దేశభక్తి, సామాజిక సమరసత, సేవాభావం అనే నాలుగు విలువలను సమన్వయం చేసే వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ, వాటి ద్వారా ప్రజల్లో సేవాభావం, జాతీయ చైతన్యం, సామాజిక బాధ్యతలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "దైవాన్ని ఆరాధించే చేతులు సమాజానికి సేవ చేయాలి; మాతృభూమిని గౌరవించే హృదయాలు దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలి" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# నవంబర్ నెలాఖరుకల్లా ఉండి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**ఉండి: సెప్టెంబర్ 18: మీ వార్త ప్రతినిధి:** ఉండి రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ శుక్రవారం రాత్రి స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలాఖరుకల్లా ఆర్ఓబీతో పాటు అనుబంధ అప్రోచ్ రోడ్ల పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఇండియన్ పోర్ట్ రైల్ అండ్ రోప్‌వే కార్పొరేషన్ లిమిటెడ్ (ఐపీఆర్‌సీఎల్) ఆధ్వర్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వివిధ కారణాలతో గత నాలుగైదేళ్లుగా పనులు నిలిచిపోయాయని, వాటిని వేగవంతం చేసేందుకు అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. పాత కాంట్రాక్టర్‌ను మార్చి, రీ-ఎస్టిమేట్ రూపొందించి కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించినట్లు వివరించారు. రైల్వే ట్రాక్‌పై నిర్మించాల్సిన స్లాబ్‌లకు రైల్వే శాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందిన అనంతరం పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

సికింద్రాబాద్ రైల్వే జోన్ నుంచి ఫైళ్లు కొత్తగా ఏర్పాటైన విశాఖపట్నం జోన్‌కు బదిలీ కావడం, అక్కడ సిబ్బంది



కొరత తదితర కారణాలతో అనుమతుల విషయంలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ విషయాన్ని తాను స్వయంగా పర్యవేక్షించి, అధికారులతో సమన్వయం చేసుకుని అనుమతులు త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గత జూన్‌లో అధికారులతో కలిసి ఆర్ఓబీ పనులను పరిశీలించి సమీక్ష నిర్వహించానని మంత్రి తెలిపారు. రైల్వే గేట్ కారణంగా స్థానిక ప్రజలు, వాహనదారులు కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నవంబర్ నెలాఖరుకల్లా బ్రిడ్జి నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్లను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు, పేరిచర్ల సుభాష్‌రాజు, కొమ్మన నాగబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు యర్ర విక్రమ్, గాదిరాజు వెంకటేశ్వరరాజు, గంట కృష్ణ, చెన్నంశెట్టి హరి నాయుడు, మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల పట్ల నా వ్యాఖ్యలు బాధపెట్టి ఉంటే క్షమించండి

ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 18 ( మీ వార్త విలేఖరి )** అడ్డతీగల మండల తెదేపా నాయకుల సమావేశంలో తాను మాట్లాడిన మాటల్లోని కొన్ని భాగాలు మాత్రమే సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలోకి వచ్చాయని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తెలిపారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ఆమె ఈ విషయంపై వివరణ ఇచ్చారు. సమావేశంలో తాను మాట్లాడిన పూర్తి విషయాన్ని కాకుండా, కొన్ని మాటలను మాత్రమే విడిగా తీసుకుని ప్రచారం చేయడం వల్ల తన మాటల అసలు ఉద్దేశం వేరుగా అర్థమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆమె తెలిపారు. ఆ సమావేశంలో ఏ పరిస్థితుల్లో మాట్లాడాల్సి వచ్చింది, ఏ సందర్భంలో ఆ మాటలు వచ్చాయి, వాటి వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో పూర్తి వీడియో చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని,కార్యకర్తలతో మాట్లాడే సమయంలో తాను కొంత కఠినంగా మాట్లాడి ఉంటే, ఆ మాటల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే తనను క్షమించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యకర్తలను బాధపెట్టాలనే ఉద్దేశంతో తాను



ఎప్పుడూ మాట్లాడలేదని తెలిపారు. "కార్యకర్తలు ఉంటేనే నేను ఉన్నాను. నా ఒక్కరి సంకల్పంతోనే నేను ఎమ్మెల్యే కాలేదు. కార్యకర్తల బలం, వారి నమ్మకం, వారి కష్టంతోనే ఈరోజు రంపచోడవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు వచ్చింది" అని శిరీష దేవి అన్నారు. కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు దాన్ని సరిచేయడానికి కొన్నిసార్లు కుటుంబ సభ్యులతో గట్టిగా మాట్లాడాల్సి వస్తుందని, అదే భావనతో ఆ సమయంలో కార్యకర్తలతో మాట్లాడానని ఆమె వివరించారు. కార్యకర్తలను తాను కేవలం రాజకీయంగా తనతో పనిచేసే వారిగా కాకుండా కుటుంబ సభ్యులుగానే భావిస్తానని తెలిపారు. తన మాటల్లో కఠినత కనిపించి ఉండొచ్చని, అయితే వాటిని పూర్తి సందర్భంలో చూస్తే ఆ సమయంలో తాను చెప్పాలనుకున్న విషయం స్పష్టమవుతుందని ఆమె పేర్కొన్నారు. తన మాటల వల్ల ఏ కార్యకర్త మనసైనా నొచ్చి ఉంటే పెద్ద మనసుతో తనను క్షమించాలని కోరారు. కార్యకర్తల నమ్మకం, సహకారం తనకు ఎప్పటికీ ముఖ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, గత సమావేశంలో జరిగిన విషయాన్ని కొన్ని మాటల ఆధారంగా కాకుండా పూర్తి వీడియో, పూర్తి సందర్భాన్ని పరిగణనలోకి తీసుకుని అర్థం చేసుకోవాలని కోరారు.

# పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన.

ఘనంగా నిర్వహించిన పోషణ మాసం.



**అనంతగిరి,సెప్టెంబర్ 18 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లుంగపర్తి సెక్టర్ కుంబుర్తి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్త బి.దాలమ్మ,నేతృత్వంలో గర్భిణీలు బాలింతలకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చిన్నారుల శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని వివరించారు,గర్భిణీలు బాలింతలు పోషక విలువలున్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోషణ మాస కార్యక్రమాన్ని సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా,ఆశ వర్కర్ సీవేరి గౌరమ్మ,వార్డు సభ్యుడు బడ్నాయిని దేవుడు,బోయిన రామ్మూర్తి,గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సుంకర గోపాలయ్య కు జాతీయ స్థాయి సాహిత్య పురస్కారం



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** ప్రముఖ సాహితీ విమర్శకుడు, డి.ఆర్.గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి డా.సుంకర గోపాలయ్య కు జాతీయస్థాయి సాహిత్య పురస్కారం లభించింది. భీమునిపట్నం సాహితీ యజ్ఞం, భీమిలి సంస్కృతి వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన "విమర్శ" పోటీలలో డాక్టర్ సుంకర గోపాలయ్య విశేష ప్రతిభ కనబరిచారు. ఆయన రచించిన విమర్శనా వ్యాసం న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకుని పురస్కారానికి ఎంపికైంది.

"ఉత్తరాంధ్ర వర్ధమాన కవిత్వం" అంశంపై డాక్టర్ సుంకర గోపాలయ్య విశ్లేషణాత్మకంగా రాసిన వ్యాసం పోటీలో ఉత్తమ రచనగా నిలిచింది. ఈ మేరకు ఆయనకు ప్రతిష్టాత్మక అవార్డును బహుకరిస్తున్నట్లు నిర్వాహక సంస్థలు ప్రకటించాయి. నవంబర్ 1వ తేదీన భీమునిపట్నంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో నగదు బహుమతిని అందజేసి ఆయన్ను ఘనంగా సత్కరిస్తారు. ఈ సందర్భంగా పలువురు సాహిత్య ప్రముఖులు, సన్నిహితులు డాక్టర్ సుంకర గోపాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రధాని మోడీ జన్మదినోత్సవం సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**గోకవరం, సెప్టెంబర్ 18 ( మీ వార్త విలేఖరి ):**దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలంటూ గణేశుడినికి బిజెపి రాష్ట్ర నాయకులు, విశ్వహిందూ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోకవరం గ్రామంలో రామన్నదొర వీధిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మద్దాల బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. గణేష్ నవరాత్రులలో ఆధ్యాత్మికంగా సేవలు అందిస్తున్నటువంటి మహిళలకు ఆయన చేతుల మీదగా చీరల పంపిణీ చేశారు. సాంస్కృతిక నృత్యాలతో, దీపాలంకరణలతో ఆకట్టుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఆయన నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో ప్రగతి పథంలో తీసుకెళ్తున్నటువంటి మోడీ నిత్యం ఆయురారోగ్యాలతో ఉండాలని, మనమందరం ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు. రామన్న దొర వీధిలో ప్రతి ఏడాది ఎంతో ఘనంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్నటువంటి మద్దాల బ్రదర్స్ ను, వీధిలో ఉన్నటువంటి పెద్దలను, మహిళలను, పిల్లలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దాడ వెంకన్న దొర, బత్తుల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్ర తాడేపల్లిగూడెం లక్ష్యంగా కాలువల పరిశీలన

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం పట్టణంలో తణుకు రోడ్డు నుండి పత్తిపాడు వరకు ఉన్న కాలువను ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువ పక్కన పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి కాలువను శుభ్రపరచాలని, అవసరమైన చోట రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువలో పూడిక, చెత్తాచెదారాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలని, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. అలాగే కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ మరియు ఇరిగేషన్ శాఖల సమన్వయంతో కాలువల అభివృద్ధి, పరిశుభ్రత మరియు పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## తిరువూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏ ల ఆందోళన



**తిరువూరు సెప్టెంబర్ 18 (మీ వార్తా ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా 3వ రోజు కొనసాగుతున్న వీఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమం ఉద్యమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద తమ డిమాండ్ల సాధన కోసం దీక్షా శిబిరం నిర్వహించారు. వీఆర్ఏలకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాక అర్హులైన వీఆర్ఏలకు వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద ప్రమోషన్లు ఇవ్వాలని ప్రమోషన్ కోటాను 30 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని వీఆర్ఏల డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## చింతలపూడి పోలీస్ సర్కిల్ పరిధిలో కవాతు



**చింతలపూడి, సెప్టెంబర్ 18 ( మీ వార్త ప్రతినిధి ):** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై డిఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పర్యవేక్షణలో సర్కిల్ పరిధిలోని పోలీసులు స్థానిక గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో కవాతు నిర్వహించారు. ఈ కవాతు అనంతరం ప్రముఖ పీడియాట్రీషియన్ లక్ష్మణరావు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో చింతలపూడి,ధర్మాజీ గూడెం ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన ధ్యేయం

సంబంధిత అధికారు లకు పరిష్కార చర్యలపై ఆదేశాలు జారీచేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 18 ( మీ వార్త ప్రతినిధి ):** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సేవలంది స్తున్నట్లు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎలాంటి సమస్యలు ముందుగా స్థానిక మండల నాయకత్వానికి తెలియజేయాలని సూచించారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే తన వద్దకు వస్తే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పలు రకాల మౌలిక సదుపాయాలు కల్పన కొరకు, పలు వ్యక్తిగత సమస్యలపై పలు వినతులు రాగా స్పందించిన ఆమె సంబంధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మరియు పరిష్కారం చేసిన పిదప తన దృష్టిలో పెట్టాలని సూచించారు. దరఖాస్తుదారులతో మాట్లాడిన ఆమె ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనతో చెప్పే అవకాశం ఉందన్నారు. తమ కార్యాలయంలో అయిన తెలియజేస్తే వెంటనే స్పందించి పరిష్కారం చేస్తామన్నారు. కొన్ని సమస్యలపై పారదర్శకంగా ప్రాధాన్యత క్రమంలో అన్నింటిని క్రమానుగుణంగా పరిష్కారం చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట ఏ ఎమ్ సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, రాజవొమ్మంగి సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, డైరెక్టర్ గట్టి మాణిక్యం, నియోజక వర్గ తెలుగు మహిళ నాయకులు ముప్పన సావిత్రి, నియోజక వర్గ బీసీ విభాగం ఉపాధ్యక్షులు మాకిరెడ్డి లోవరాజు, మండల తెలుగుయువత అధ్యక్షులు బారంగి అనుదీప్, మండల నాయకులు జెట్టి మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సూరిశెట్టి సురేష్, తెదేపా నాయకులు వానపల్లి చిట్టిబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గంలో నీళ్ల సమస్యకు త్వరలో పరిష్కారం

### మంత్రి కోమటిరెడ్డి

శాసనసభ జీరో అవర్ లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గంలో చిన్న మున్సిపాలిటీలు ఇన్కమ్ లేక ఇబ్బందులు పడుతున్నాయి. కొత్తగా ఆర్డిఓ కార్యాలయం మంజూరు చేస్తే ఆలేరు ప్రాంతానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు . ఆలేరు ప్రాంతానికి కేటాయించాలని సభ ద్వారా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తున్నాను. యాదగిరిగుట్టకు రోజుకు లక్షమంది భక్తులు వస్తున్నారు. బ్రిడ్జ్ స్థానంలో రోడ్ వెడల్పు చేసేందుకు కసరత్తు జరుగుతుంది. కేంద్రం సహకారంతో పర్వత్ మాలా స్కీంలో 2రోప్ వేలు యాదగిరిగుట్ట,తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాము. నీళ్ల సమస్యపై చర్చించి త్వరలోనే పరిష్కారం చూపటం

## దామరచర్ల గ్రామంలో ఘనంగా 22వ గణేష్ నవరాత్రి మహోత్సవం



**కుక్కునూరు, సెప్టెంబర్ 18 (మి వార్తా ప్రతినిధి)** మండలం దామరచర్ల గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో 22వ గణేష్ నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. గత 22 సంవత్సరాలుగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపయ్య ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపయ్య ఆలయం వద్ద కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు.ఈ కుంకుమ పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి గణనాథుడి ఆశీస్సులు పొందారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు గణేష్ యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు సహకరిస్తున్నారు.

## భీమవరం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనులు

రూ 4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు , కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**భీమవరం: సెప్టెంబర్ 18: మీ వార్త ప్రతినిధి:** భీమవరం 4, 5వ వార్డుల్లో రూ 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ శుక్రవారం శంకుస్థాపన చేశారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీరు లాంటి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు సుమారు రూ. 4 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ఎంపీ నిధులతోపాటు ప్రభుత్వ సాధారణ నిధులను సద్వినియోగం చేస్తూ భీమవరం నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే రామాంజనేయులుతో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే 4, 5వ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు, త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రత్యేక మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## తాండ్ర రాజేష్ డిమాండ్‌పై స్పందించిన వ్యవసాయ శాఖ అధికారులు



**కుక్కునూరు, సెప్టెంబర్ 18 (మి వార్తా ప్రతినిధి)** మండల నిర్వాసిత రైతులకు యూరియా అందించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ చేసిన డిమాండ్‌పై వ్యవసాయ శాఖ స్పందించింది.
రైతుల యూరియా సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు...ముంపు ప్రాంతాల్లో మిర్చి, ఇతర పంటలు సాగు చేస్తున్న అర్హులైన రైతులకు యూరియా అందించేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తాండ్ర రాజేష్ మాట్లాడుతూ రైతుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వ్యవసాయ శాఖ స్పందించడం స్వాగతించదగ్గ విషయమన్నారు... రైతులకు యూరియా సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు... ముంపు ప్రాంత రైతుల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సాగులో ఉన్న ప్రతి రైతుకు ఎరువులు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తాండ్ర రాజేష్ కోరారు... యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
రైతుల సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్‌సీపీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని తాండ్ర రాజేష్ తెలిపారు.

## పాల్తేరులో హోమిబాబాహాస్పటల్ఆధ్వర్యంలోఉచిత క్యాన్సర్ పరీక్షలు,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,సెప్టెంబర్ 19 :** అనకాపల్లి జిల్లా, అగనంపూడి హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ బృందం శుక్రవారం మండలంలోని పాల్తేరులో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. స్త్రీలలో కనిపించే ముందస్తు లక్షణాలు ఆధారంగా నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేసారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జీవన్ పర్యవేక్షణలో మహిళలకు ఉచితంగా ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైన వారికిఅగనంపూడి క్యాన్సర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాంపురం పిహెచ్ సి సెకండ్ హెల్త్ అసిస్టెంట్ తులసి నవీన రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... ప్రధాన మంత్రి స్వచ్ఛ సంకల్ప అభియాన్ క్యాన్సర్ ప్రోగ్రాంలో భాగంగా ఈ వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. షుగర్, బిపి వంటి సమస్యలు ఉన్నవారిని పిహెచ్ సికి రిఫర్ చేస్తామని, క్యాన్సర్ సంబంధించిన లక్షణాలు ఉంటే అగనంపూడి హోమి బాబా లేదా కేజీహెచ్ లకు పంపించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను, భోజన సదుపాయాలను దేవవరపు లోపరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా హై కోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు సమకూర్చారు. ఈ వైద్య శిబిరంలో మన ఊరు-మన బాధ్యత యువ కమిటీ సభ్యులు సేవలందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం: వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 18 (మీ వార్త ప్రతినిధి)** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. తాడేపల్లిగూడెం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ - ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలను ముఖ్య అతిథిగా హాజరైన వలవల బాబ్జి స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించే పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా అడుగులు వేశారన్నారు. స్థలం లేని వారికి పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, స్థలం ఉండి గృహం నిర్మించుకునే వారికి ఇంటి లోన్లు ఇచ్చేందుకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అద్దె ఇళ్లకు వృధాగా ఖర్చు చేసే డబ్బుతో టిడ్కో ఇళ్లను సొంతం చేసుకోవచ్చన్నారు.రూ 50 వేలు కడితే డబుల్ బెడ్ రూమ్, రూ 25 వేలు కడితే సింగల్ బెడ్ రూమ్ మున్సిపల్ శాఖ ద్వారా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, ముత్యాల సత్యనారాయణ షేక్ బాజీ, ముప్పిడి రమేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల కోసం ముందడుగు -- ఎరువుల కొరతపై సానుకూల స్పందన!



**వేలేరుపాడు సెప్టెంబర్ 18 (మి వార్తా ప్రతినిధి)** వేలేరుపాడు మండలం లో, యూరియా, డాప్రా ఎరువుల కొరతను దృష్టిలో ఉంచుకుని రైతుల సమస్యను సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ గారు రైతుల తరఫున వినతిపత్రం అందజేస్తూ సమస్యను పరిష్కరించాలని కోరారు.
ఏలూరు పార్లమెంటు ఎంపీ శ్రీ పుట్ట మహేష్ యాదవ్ గారికి పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గారికి ఏలూరు జిల్లా కలెక్టర్ గారికి
యూరియా, డాప్రా ఎరువులు రైతులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.రైతులూ సమస్యపై అనుకూల స్పందన లభించి, ఎరువుల పంపిణీకి అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు స్పందించడం రైతులకు ఊరటనిచ్చింది. రైతు సమస్యపై స్పందన.. పరిష్కారం కోసం కార్యాచరణ! రైతుల సంక్షేమం కోసం నిరంతరం ముందుండే ప్రజా నాయకత్వం!

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

## ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణతో పాటు

# గణేష్ ఉత్సవాల భద్రతకు ప్రాధాన్యత

**కరీంనగర్** వీణవంక ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు. వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం, ఉచిత కంటి వైద్య శిబిరం, వీణవంక పోలీస్ స్టేషన్‌లో చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. స్థానిక ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీపీ ప్రారంభించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును ప్రారంభించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిల్లలు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి సౌకర్యాలు ఉపయోగపడతాయని తెలిపారు. గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు:అనంతరం కోర్కల్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు గణేష్ మండపాలను సీపీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల వద్ద విద్యుత్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో



ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, బారికేడింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకటి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, ఇతర పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐడీఎల్ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్

**ఆంజనేయనగర్ రహదారిలో అడ్డంకులపై ఆరా**

**గణేష్ నిమజ్జన ఏర్పాట్లను వివరించిన అధికారులు**

**హైదరాబాద్ :** కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చేసిన ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు శుక్రవారం పరిశీలించారు. ఎత్తైన విగ్రహాలు నిమజ్జనం అయ్యేలా 25 అడుగులకు పైగా చెరువు లోతును పెంచారు. వేలాదిగా తరలివచ్చిన విగ్రహాలను ఐడీఎల్ చెరువులోకి చేరేలా ప్రధాన రహదారి వైపు ఏర్పాట్లు చేసిన భారీ క్రేన్లను కూడా హైడ్రా కమిషనర్ సంబంధిత శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. నిమజ్జనం జరుగుతుండగానే చెరువులో వేసిన విగ్రహాలను తొలగించేందుకు చేసిన ఏర్పాట్లను హైడ్రా కమిషనర్‌కు అధికారులు వివరించారు. చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్న పరిస్థితుల్లో నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను గతంలో హైడ్రా కమిషనర్ ఆదేశించారు. ఆ మేరకు జరిగిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 25 అడుగులకు పైగా ప్రధాన రహదారిని ఆనుకుని ఐడీఎల్ చెరువులో పూడిక తీసి నీటితో నింపడం పట్ల సంతృప్తి చెందారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలని.. సమన్వయంతో పని చేయాలని హైడ్రా అధికారులను కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

**ఆంజనేయ నగర్ రహదారి ఆటంకాలపై ఆరా..**

ఐడీఎల్ చెరువు సందర్శన అనంతరం ఆ పక్కనే ఉన్న ఆంజనేయనగర్ రహదారి ఆటంకాలపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆంజనేయనగర్ మీదుగా నిర్మాణంలో ఉన్న వైట్‌వాటర్ అపార్టుమెంట్స్ పక్కనుంచి 100 అడుగుల



రహదారి ఉండగా.. దానిపై ఆటంకాలు సృష్టించడంపై స్థానికులు హైడ్రా కమిషనర్‌కు కలిసి ఫిర్యాదు చేశారు. ఆంజనేయనగర్ నుంచి ఈ దారిలో సులభంగా కూకట్‌పల్లి రోడ్డుకు చేరుకునే వెసులుబాటున్నా.. రహదారి ఆక్రమణలకు గురి కావడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. హైటెన్షన్ వైర్లు కూడా పై నుంచి వెళ్తుండడంతో రహదారిపై ఎవరూ ఆటంకాలు సృష్టించవద్దని.. ఆక్రమణలు తొలగించి రహదారిని పునరుద్ధరించాలని హైడ్రా కమిషనర్ అధికారులును ఆదేశించారు. హైటెన్షన్ వైర్ల కింద ప్రధాన రహదారిని ఆక్రమించి బస్సుల పార్కింగ్ వినియోగించడంపై హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్లి రహదారిని పునరుద్ధరించాలని ఇదే రహదారికి ఆనుకుని ఉన్న పార్కు స్థలాలను కూడా కాపాడాలని హైడ్రా కమిషనర్ అధికారులను ఆదేశించారు. హైడ్రా అదనపు కమిషనర్ డి. ఆనంద్‌కుమార్ ఏసీపీ పి. తిరుమల్ రు హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో ఉన్నారు.

# సూటిగా సుత్తి లేకుండా కేసీఆర్ టార్గెట్

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ వేదికగా నిషేధిత భూముల జాబితా, ధరణి పోర్టల్ నిర్వహణపై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది. గత కొన్నివారాలుగా 22ం జాబితాలో ప్రైవేట్ భూములు చిక్కుకున్నాయంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు చేసిన ఆరోపణలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అధికారిక రికార్డులతో సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి చెందిన భూకమతాలు, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని సర్వే నంబర్ల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా ప్రతిపక్షం లేవనెత్తిన విమర్శనాత్మక అస్త్రాన్ని ప్రభుత్వం వ్యూహాత్మకంగా తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సభలో సమర్పించిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా మార్కూక్ మండల పరిధిలో కేసీఆర్ కుటుంబ సభ్యులు , బంధువుల పేరిట అధికారికంగా సుమారు 440 ఎకరాల భూకమతాలు రికార్డుల్లో ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ దంపతులు , వారి కుమారుడి పేరిట 123 ఎకరాలు, హరీశ్ రావు కుటుంబం పేరిట 29.5 ఎకరాలు, మరియు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావు కుటుంబం పేరిట 79 ఎకరాల భూములు ఉన్నట్లు వెల్లడించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కాంపౌండ్ పరిధిలో , దాని చుట్టుపక్కల విస్తరించి ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల కేటాయింపులపై 30 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సిద్దిపేట కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశిస్తూ, నివేదిక ఆధారంగా ఆక్రమిత ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన దళితులకు పంపిణీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఈ దాడి వెనుక కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా రాజకీయ, చట్టపరమైన ప్రణాళికతో ముందడుగు వేసినట్లు కనిపిస్తోంది. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చాక భూ క్రమబద్ధీకరణ విధానాలు, రికార్డుల సవరణల పేరిట గత ప్రభుత్వ పెద్దలు లబ్ధి పొందారనే ఆరోపణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం. అదే సమయంలో, రాష్ట్రంలో 1 కోటి ఎకరాలు 22ం నిషేధిత



జాబితాలో ఉందన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలను సీఎం ఖండించారు. అడవులు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు కలిపి మొత్తం 1.01 కోట్ల ఎకరాలు శాశ్వత నిషేధిత కేటగిరీలో ఉంటాయని, పౌరుల మధ్య వివాదంలో ఉన్న ప్రైవేట్ భూమి కేవలం 3.05 లక్షల ఎకరాలు మాత్రమేనని సీఎం స్పష్టత ఇచ్చారు. ఈ విమర్శలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా స్పందిస్తున్నాయి. కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూములన్నీ దశాబ్దాల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసినవేనని, వ్యవసాయ అవసరాల కోసమే వాటిని ఉపయోగిస్తున్నామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. తమపై వస్తున్న ఆరోపణలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తమ పరిపాలనా లోపాలను, 22ం డిజిటలైజేషన్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ అని బీఆర్ఎస్ ప్రతిదాడికి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణ జరిగిందని నిరూపిస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధమేనని ప్రతిపక్ష నేతలు సవాల్ విసురుతున్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల తనిఖీకి విచారణ బృందాన్ని ప్రకటించడం, సేకరించిన ప్రభుత్వ భూములను దళిత రైతులకు కేటాయిస్తామని ప్రకటించడం కాంగ్రెస్ పార్టీకి సామాజికంగా కలిసివచ్చే అంశం. అసైన్డ్ భూముల రక్షణ మరియు దళిత హక్కుల అంశాన్ని ఎత్తుకోవడం ద్వారా బీఆర్ఎస్‌కు డిఫెన్సివ్ వాతావరణాన్ని సృష్టించవచ్చని అధికార పక్షం ఆశిస్తోంది. అంతిమంగా చూస్తే, 22ం వివాదం కాస్తా తెలంగాణలో వ్యక్తిగత ఆస్తులు - భూముల విచారణ రణరంగానికి దారితీసింది. 30 రోజుల్లో సిద్దిపేట రెవెన్యూ అధికారులు ఇచ్చే విచారణ నివేదిక రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తిప్పుతుందో, మరియు ఈ విచారణ ఎంతవరకు చట్టబద్ధంగా ముందుకు సాగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## ప్రపంచ సమానత్వం, వెదురు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 18** పోలవరం ప్రపంచ సమానత్వ దినోత్సవం, ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. కులం, మతం, లింగం, ప్రాంతం అనే భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ సమానత్వాన్ని కాపాడటం అందరి బాధ్యతగా పేర్కొన్నారు. వెదురు పర్యావరణానికి మేలు చేసే బహుముఖ ప్రయోజనకరమైన మొక్క అని తెలిపారు. వెదురు సాగుతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రజలకు ఉపాధి, ఆదాయ మార్గాలు లభిస్తాయన్నారు. వెదురు సాగును ప్రోత్సహించి పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణహిత భవిష్యత్తును నిర్మించాలని జగదీశ్వరి పిలుపునిచ్చారు.




## కొండిబ గ్రామంలో భక్తి శ్రద్దలతో మహా గణపతి నిమజ్జనం.





**అనంతగిరి,సెప్టెంబర్ 18 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ కొండిబ గ్రామంలో ఐదు రోజులుగా నిర్వహించిన గణపతి ఉత్సాహాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో ముగిశాయి. చివరి రోజు శ్రీ మహాగణపతి విగ్రహాన్ని భక్తుల నామస్మరణల మధ్య గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాలతో ఊరిగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కొండిబ గ్రామ పెద్దలు మరియు యూత్ మాట్లాడుతూ ఐదో రోజుల పాటు గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించమని తెలిపారు. ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు సమర్పించడంతోపాటు వేదమంత్రలతో శ్రీ లక్ష్మి గణపతి హోమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. మూడవరోజు గ్రామంలో అన్న సంతర్పణ వితరణ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. గణపతి నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా లడ్డూ వేలం పాట లో అడ్డాల సోమరాజు,లక్ష్మి దంపతులు 2000 ఒక్క రూపాయితో లడ్డుని కైవసం చేసుకున్నట్టు గ్రామ పెద్దలు యూత్ తెలిపారు. గణపతి నిమజ్జన ఊరేగింపును నామస్మరణలు నగర సంకీర్తనతో భక్తి పూర్వకంగా నిర్వహించడం ఈ వేడుకల్లో ప్రత్యేకతగా నిలిచింది. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణపతి విగ్రహాన్ని ఊరికింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

## టపాకలో దోమతెరల పంపిణీ

**సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన**

**మలేరియా, డెంగీ నివారణకు పరిసరాల పరిశుభ్రత అవసరం**




**ఎటపాక, సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఎటపాక మండలంలో శుక్రవారం దోమతెరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డీఎంఓ ఆధ్వర్యంలో, నెల్లిపాక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యురాలు, జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, జిల్లా టీడీపీ నాయకులు మువ్వా శ్రీను, మాజీ జడ్పీటీసీ రవికుమార్, గ్రామ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్ వెంకటరావు, గ్రామ పెద్దల సమక్షంలో ప్రజలకు దోమతెరలను పంపిణీ చేశారు. దోమతెరలను సక్రమంగా వినియోగించడం వల్ల దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని ప్రజలకు వివరించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగీ వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సీతమ్మ, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రాజేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బయ్య, ఏఎన్ఎంలు అన్నపూర్ణ, పార్వతి, తిరుపతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ లలిత, పి. గంగరాజు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వన్ వే తో చిక్కుల్లేకుండా సాగుతున్న ట్రాఫిక్

**హైదరాబాద్ :** కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రతిపాదించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళిక మారింది. ఇటీవల ప్రవేశపెట్టిన 'వన్‌వే' విధానం ట్రాఫిక్ సమస్యను చాలావరకు పరిష్కరించడంతో, రూ.1090 కోట్ల విలువైన బహుళ ప్రాజెక్టులను రద్దు చేయాలని అధికారులు భావిస్తున్నారు. వాటి స్థానంలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. గతంలో కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ఏడు జంక్షన్ల వద్ద సిగ్నళ్ల కారణంగా వాహనదారులు నిమిషాల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. అయితే, నిర్మాణ పనుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వన్‌వే విధానం ఊహించని ఫలితాలనిచ్చింది. ప్రస్తుతం వాహనాలు ఎక్కడా ఆగకుండా సాఫీగా ప్రయాణిస్తున్నాయి. దీంతో, వేల కోట్లు ఖర్చు చేసి బహుళ ప్రాజెక్టులు చేపట్టడం అనవసరమని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు. కొత్త ప్రణాళిక ప్రకారం, పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవునా ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీనివల్ల ఐటీ కారిడార్ నుంచి పంజాగుట్ట, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు సిగ్నల్ చిక్కులు లేకుండా నేరుగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త ప్రతిపాదనతో ప్రభుత్వానికి భూసేకరణ, నిర్మాణ వ్యయం రూపంలో రూ.1000 కోట్లకు పైగా ఆదా కానుంది. పాత ప్లాన్ ప్రకారం 237 ఆస్తులను సేకరించాల్సి ఉండగా, కొత్త కారిడార్‌తో ఆ భారం గణనీయంగా తగ్గనుంది. ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఇప్పటికే పనులు మొదలుపెట్టిన చోట్ల వాటిని నిలిపివేసి, రోడ్లను పునరుద్ధరించనున్నారు. ఈ నూతన ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనపై ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభించాల్సి ఉంది.